## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 110 బుధవారం, జూలై 24, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


# నిర్మలమ్మ పద్దు

## ఆప్షన్స్‌పై 0.062 శాతం నుంచి 0.1 శాతానికి పన్ను పెంపు

### ఫ్యూచర్స్‌పై 0.012 శాతం నుంచి 0.02 శాతానికి పెంపుదల

### 2024 అక్టోబర్ 1 నుంచి కొత్త ఎస్‌టీటీ రేట్లు అమలు






న్యూఢిల్లీ: బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్(డెరివేటివ్స్) లావా దేవీలపై పన్నును పెంచేందుకు ప్రతిపాదించారు. ఇందుకు అనుగుణంగా ఎఫ్అండ్‌వో సెక్యూరిటీస్‌లో ట్రాన్సాక్షన్ ట్యాక్స్(ఎస్‌టీటీ)ను పెంచారు. దీంతో సెక్యూరిటీల ఆప్షన్ విక్రయంపై ప్రస్తుతమున్న ఆప్షన్ ప్రీమియంలో 0.625 శాతం పన్ను 0.1 శాతానికి పెరగనుంది. ఇక సెక్యూరిటీల ఫ్యూచర్స్ విక్రయంపై సైతం 0.0125 శాతం నుంచి 0.02 శాతానికి పెంచారు. అక్టోబర్ 1 నుంచి పన్ను పెంపు అమల్లోకి రానుంది. నిజానికి ఎఫ్అండ్‌వో విభాగంలో ఇటీవల కొంతకాలంగా రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా ఆసక్తి చూపుతున్నారు. దీనిపై సెబీ, ఆర్థిక శాఖ, స్టాక్ ఎక్స్ఛేంజీలతోపాటు ఆర్థిక సర్వే సైతం ఆందోళన వ్యక్తం చేసింది. డెరివేటివ్స్ విభాగంలో రిటైలర్ల పార్టిసిపేషన్ భారీగా పెరిగిపోతుండటంతో జూదానికి దారితీస్తుందని ఆర్థిక సర్వే పేర్కొంది. ఈ నేపథ్యంలో సీతారామన్ ఎఫ్అండ్‌వో లావాదేవీలపై పన్నులను పెంచేందుకు నిర్ణయించడం ప్రాధాన్య తను సంతరించుకుంది. సెబీ చీఫ్ మాధవి పురి బచ్, ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ ఇటీవలే ఎఫ్అండ్‌వో లావాదేవీలు పెరుగుతుండటంపై రిటైలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. రిటైలర్లను డెరివేటివ్స్ అత్యధికంగా ఆకట్టుకుంటున్న కారణంగా విశ్లేషకులు సైతం రిస్కులను అర్థం చేసుకోగలిగిన వాళ్లు మాత్రమే లావాదేవీలను చేపట్టమంటూ అప్రమత్తం చేస్తున్నారు. సాధారణ ఇన్వెస్టర్లు వీటిని చేపట్టకపోవడమే మేలని సూచిస్తున్నారు.

**టర్నోవర్ దూకుడు**

డెరివేటివ్స్ విభాగంలో నెలవారీ టర్నోవర్ 2024 మార్చికల్లా కొన్ని రెట్లు ఎగసి రూ. 8,740 లక్షల కోట్లను తాకింది. 2019 మార్చిలో కేవలం రూ. 217 లక్షల కోట్లుగా నమోదుకావడం గమనార్హం! ఇదే కాలంలో నగదు విభాగంలోనూ రోజువారీ సగటు టర్నోవర్ రూ. లక్ష కోట్లను తాకగా.. ఎఫ్అండ్‌వోలో రూ. 330 లక్షల కోట్లకు చేరింది.

**ఎఫ్అండ్‌వో అంటే?**

ఒక షేరు లేదా కమోడిటీ విలువ ఆధారంగా కుదుర్చుకునే తాత్కాలిక కాంట్రాక్ట్‌ల లావాదేవీలను ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌గా పేర్కొనవచ్చు. అత్యధిక శాతం ట్రేడర్లు రిస్కుల రక్షణ(హెడ్జింగ్)కు, ధరల కదలికలపై అంచనాలు, షేర్లు లేదా కమోడిటీల ధర వ్యత్యాసాల లబ్ధికి సైతం వీటిలో లావాదేవీలను

(మిగతా 2వ పేజీలో)

## అగ్ని పర్వతంలా రగిలిపోతున్నా.. కన్న తండ్రిగా బాధ ఉండదా?: కేసీఆర్



2లో

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం.. కిషన్‌రెడ్డి రాజీనామా చేయాలి: సీఎం రేవంత్



హైదరాబాద్: బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపించిందని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణపై కేంద్ర కక్షపూరితంగా వ్యవహరించినట్లు ప్రజలు భావిస్తున్నారని అన్నారు. 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కేంద్రాన్నికోరినట్లు తెలిపారు. తానే స్వయంగా మూడుసార్లు ప్రధానిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు, వివక్ష లేకుండా నిధులు కేటాయించాలని మోదీని కోరినట్లు పేర్కొన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదం నిషేదించారని, తెలంగాణ అని పలకడానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఇష్టపడటం లేదని

(మిగతా 2వ పేజీలో)

## బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ వస్తారు: హరీశ్‌రావు వెల్లడి

ఫిరాయింపులపై సభలో ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్తామన్న హరీశ్ రావు

బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని ఛాంబర్ ఎదుట ధర్నా చేయాలని సూచన

నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందన్న మాజీ మంత్రి



2లో



## రుషికొండ ప్యాలెస్ ఎందుకు కట్టారో తెలియడంలేదు: సీఎం చంద్రబాబు

**కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు**

**నేరస్తుడు సీఎం అయితే ఎలా ఉంటుందో చూశామన్న చంద్రబాబు**

**ఒక వ్యక్తి ధనదాహం వల్ల ఎక్కడ చూసినా అవినీతి నెలకొందని విమర్శలు**

ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేరస్తుడు ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో చూశామని అన్నారు. పోలీసులు కూడా అలాంటి నేరస్తుడికి సహకరించారని ఆరోపించారు. ఆ నేరస్తుడి పాలనలో సీబీఐ వాళ్లు కూడా అరెస్ట్ చేయలేక వెనక్కి వచ్చారని వెల్లడించారు. కోడికత్తి డ్రామా చూశాం, గులకరాయి డ్రామా చూశాం... కోడికత్తి డ్రామా పనిచేసింది కానీ, గులకరాయి డ్రామా పనిచేయలేదని చంద్రబాబు వ్యంగ్యం ప్రదర్శించారు. "ఒక వ్యక్తి ధనదాహం వల్ల ఎక్కడ చూసినా

(మిగతా 2వ పేజీలో)

# నిర్మలమ్మ పద్దు

చేపడుతుంటారు. వెరసి వీటిని స్వల్పకాలిక లాభార్జనకు స్పెక్యులేటివ్ టూల్‌గా వినియోగిస్తుంటారు. అయితే మార్కెట్ ఆటుపోట్లు, లెవరేజ్.. తదితర రిస్క్‌ల కారణంగా అత్యధికస్థాయిలో నష్టాలు సైతం వాటిల్లుతుంటాయి. సెబీ ఇటీవలి నివేదిక ప్రకారం రిటైల్ ఇన్వెస్టర్లలో 89 శాతంమంది డెరివేటివ్స్‌లో నష్టపోతున్నారు. 2021%-%22 ఏడాదిలో వీరికి సగటున రూ. 1.1 లక్ష చొప్పున నష్టాలు నమోదయ్యాయి. కరోనా కాలంలో ఎఫ్‌అండ్‌వో ఇన్వెస్టర్ల సంఖ్య 500 శాతం దూసుకెళ్లింది. 2019లో ఈ సంఖ్య 7.1 లక్షలుకాగా.. 2021కల్లా 45.24 లక్షలకు జంప్‌చేసింది.

## ఆయిల్ కంపెనీలకు చేదువార్త

### రూ.30,000 కోట్ల మూలధన మద్దతు రద్దు

న్యూఢిల్లీ: ఆయిల్ కంపెనీలను బడ్జెట్ నిరాశపరిచింది. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియంలకు 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన రికార్డు లాభాల (దాదాపు రూ.81,000 కోట్లు) కారణంగా గత ఆర్థిక సంవత్సరం ప్రకటించిన రూ. 30,000 కోట్ల మూలధన మద్దతును ఆర్థికమంత్రి రద్దు చేశారు. నిజానికి ఈ మద్దతును రూ.15,000 కోట్లకు తగ్గించాలని 2024 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ప్రతిపాదించిన నిర్మలా సీతారామన్, తాజా బడ్జెట్‌లో ఈ మద్దతును పూర్తిగా రద్దు చేయడం గమనార్హం.



## రుషికొండ ప్యాలెస్ ఎందుకు కట్టారో తెలియడంలేదు: సీఎం చంద్రబాబు

అవినీతి నెలకొంది. ధనదాహంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని దోచేశారు. అన్ని రంగాల్లో దోపిడీకి పాల్పడ్డారు. లక్షల కోట్లు దోచుకున్నారు. ఒక్క మైనింగ్ లోనే రూ.20 వేల కోట్లు దోచుకున్నారు. ఇష్టారాజ్యంగా ఇసుక దోపిడీకి పాల్పడ్డారు. అవినీతి డబ్బును రాష్ట్రమంతా పంచారు. అసమర్థ నిర్ణయాలతో రాష్ట్రం ధ్వంసమైంది. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రాన్ని పూర్తిగా అభివృద్ధికి దూరం చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారు. రుషికొండ ప్యాలెస్ ఎందుకు కట్టారో తెలియడంలేదు. ప్యాలెస్ ను టూరిజం కోసం ఇవ్వాలని కొందరు అంటున్నారు. నాడు ప్రజావేదిక కూల్చారు... ఆ శకలాలను కూడా తొలగించలేదు. పులివెందుల మాదిరి రాష్ట్రాన్ని తయారుచేద్దామనుకున్నారు. పైశాచిక ఘటనలకు పాల్పడతారు... తిరిగి ఆ నేరం మనపైనే వేస్తారు. బాధితులనే నిందితులుగా చేసిన ఘనత వైసీపీది. వివేకా హత్య కేసు ఎన్ని మలుపులు తిరిగిందో చూశాం. సీబీఐ వాళ్లు కూడా అరెస్ట్ చేయలేని పరిస్థితి ఈ రాష్ట్రంలో కనిపించింది. హూ కిల్డ్ బాబాయ్? అనే ప్రశ్నకు త్వరలోనే సమాధానం వస్తుంది. రాష్ట్రంలో హింసకు తావులేదు... తప్పు చేసిన వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఇకపై రాష్ట్రంలో నేరస్తుల ఆటలు సాగవు. వ్యక్తిగత గొడవలను జగన్ రాజకీయం చేద్దామనుకున్నారు. అందుకే అసెంబ్లీకి రాకుండా ఢిల్లీ వెళ్లారు. నాడు సభలో నన్ను అవమానించారు. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వకుండా ఇబ్బందిపెట్టారు. కానీ ప్రజాక్షేత్రంలో మళ్లీ గెలిచి, అసెంబ్లీలో అడుగుపెట్టాం. వైసీపీ పాలనలో గంజాయి, డ్రగ్స్ విపరీతంగా విస్తరించాయి. డ్రగ్స్, గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం. రాష్ట్రంలో నేరాలు చేయాలనుకుంటే ఊరుకునేది లేదు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. ఎంతో వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే బాధ్యత మాది. ఇటుక ఇటుక పేర్చుకుంటూ వస్తున్నాం. ప్రజలు మాపై పెట్టుకున్న ఆశలను తప్పకుండా నెరవేర్చుతాం. రాజధాని అమరావతి నిర్మాణం కచ్చితంగా పూర్తవుతుంది. పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా లక్ష్యం... తెలుగుజాతి ప్రపంచంలో నెంబర్ వన్ గా ఉండాలనేదే నా ఆకాంక్ష. సూపర్-6 అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకంజ వేసేది లేదు. త్వరలోనే రాష్ట్ర బడ్జెట్ ను కూడా ప్రవేశపెడతాం. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో 100 వరకు అన్న క్యాంటీన్లు నడిచేలా చూస్తాం. రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను దుర్మార్గంగా తీసుకువచ్చారు. ఒక దుర్మార్గుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో చెప్పడానికి ఈ చట్టమే ఉదాహరణ” అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.



## బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ వస్తారు: హరీశ్‌రావు వెల్లడి

**ఫిరాయింపులపై సభలో ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్తామన్న హరీశ్‌రావు**

**బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని ఛాంబర్ ఎదుట ధర్నా చేయాలని సూచన**

**నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందన్న మాజీ మంత్రి**

బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ వస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... పార్టీ ఫిరాయింపులపై సభలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళతామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపినందుకు తెలంగాణకు చెందిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని ఛాంబర్ వద్ద నిరసన తెలపాలన్నారు. తాము అధికారంలోకి వచ్చాక లక్షలాది ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు మాట ఇచ్చిన కాంగ్రెస్... ఇప్పటి వరకు చేసిందేమీ లేదన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందన్నారు. సన్నబియ్యం టెండర్లలో వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు. అయినప్పటికీ సన్నబియ్యం టెండర్లను ఎందుకు రద్దు చేయలేదో చెప్పాలని నిలదీశారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం.. కిషన్‌రెడ్డి రాజీనామా చేయాలి: సీఎం రేవంత్



అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇప్పుడు బడ్జెట్ చూస్తే తెలంగాణపై ఎంత కక్ష ఉందో అర్థం అవుతుందన్నారు. వివక్ష అనుకున్నాం కానీ కక్ష పూరితంగా వ్యవహరించిందని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియనే మోదీ తప్పుబట్టారని విమర్శించారు.

**ఇది బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్..**

‘ఏపీకి ఎందుకు ఇచ్చారు అని అడగం. కానీ తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. మూసీ రివర్ ప్రాజెక్టు కోసం నిధులు అడిగాం.. ఒక్క రూపాయి ఇవ్వలేదు. మెట్రోకి నిధులు లేవు. ఐటీఐఈఆర్ కారిడార్ ప్రస్తవన లేదు. ఈ బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్. ఏపీ, బిహార్‌లకు తాయిలాలు ఇచ్చి కుర్చీని కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఇది మోదీకి గౌరవంవం తెచ్చిపెట్టదు. బీజేపీకి తెలంగాణ ప్రజలు 8 ఎంపీ సీట్లు ఇచ్చారు 35 శాతం ఓట్లు ఇచ్చారు

**కిషన్ రెడ్డిదే బాధ్యత.. రాజీనామా చేయాలి..**

తెలంగాణ కృతజ్ఞత చూపాల్సిన బీజేపీ వివక్ష ప్రదర్శించింది. తెలంగాణ ప్రజల నిర్ణయం వల్లే మోదీ పీఎం పదవిలో కూర్చున్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయానికి కిషన్‌రెడ్డిదే బాధ్యత. కిషన్ రెడ్డి తక్షణమే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలి. బయ్యారం, కాజీపేట రైల్వేఫ్యాక్టరీ, ఐఐఎం ఊసేలేదు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వట్లేమని నేరుగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నాకు లేఖ రాశారు. ఐఐఎం ఇవ్వనప్పుడు కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా కొనసాగడం ఎందుకు?


**క్విడ్ ప్రో కో అన్నట్లు ఉంది బడ్జెట్..**

మేము కేంద్రంతో సఖ్యతగా ఉండాలని అనుకున్నాం.. కానీ దాన్ని చేతగాని తనంగా తీసుకుంటున్నారు. మోదీని పెదద్దన్నగా మేం బావించాం.. కానీ మీరు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. సవరించే బడ్జెట్‌లో మా విభజన హామీలు అమలు చేయాలి. పార్లమెంటు సమావేశంలో మా నిరసన తెలియజేస్తాం. కేవలం క్విడ్ ప్రో కో అన్నట్లు ఈ బడ్జెట్ ఉంది. కేంద్ర కక్షపూరిత వ్యవహారంపై రేపు అసెంబ్లీలో చర్చిస్తాం. అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రధానికి పంపుతాం. బానిసలుగా కాకుండా తెలంగాణ పౌరులుగా ఆలోచన చేయండి. బండి కిషన్ రెడ్డి తెలంగాణ పౌరులుగా ఆలోచన చేయండి. ఐఐఎం ఇవ్వమని చెప్పారు.. ఎందుకు ఇవ్వరో చెప్పాలి కదా? ఎవరి దయాదక్షిణ్యాల మీద తెలంగాణ ఆధారపడి లేదు. విభజన చట్టం హామీలు ఏపీకేనా.. తెలంగాణకు వర్తించదా?. దక్షిణాది రాష్ట్రాల మీద బీజేపీ విక్ష చూపిస్తోంది. ఈ వివక్ష ఇలాగే కొనసాగితే అది మరో ఉద్యమానికి దారి తీస్తుంది’ అని పేర్కొన్నారు.

# రేపు ఉభయసభల్లో వార్షిక బడ్జెట్

## ఈ నెల 31 వరకు అసెంబ్లీ సమావేశాలు

## స్పీకర్ అధ్యక్షతన బీఏసీ సమావేశం



హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31వ తేదీ వరకు జరగనున్నాయి. 25న శాసనసభ, శాసనమండలిలో 2024.25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో నిర్ణయించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన శాసనసభ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం ప్రకటించిన అనంతరం వాయిదా పడింది. ఆ తర్వాత స్పీకర్ చాంబర్‌లో జరిగిన బీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తోపాటు ప్రభుత్వ విప్‌లు లక్ష్మణ్‌కుమార్, రామచంద్రునాయక్ హాజరయ్యారు. విపక్షం నుంచి బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, సీపీఐ నుంచి కూనమనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ అసెంబ్లీలో తాము చర్చించదలిచిన అంశాల జాబితాను అందజేశాయి. పక్షంరోజులు సభ నిర్వహించాలని బీఆర్ఎస్, కనీసం 18 రోజులు సమావేశాలు జరగాలని బీజేపీ కోరాయి. అయితే గతంలో బడ్జెట్ జరిగిన సమావేశాల తీరుతెన్నులను వివరిస్తూ ఈ నెల 31 వరకు సభ నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనపై బీఆర్ఎస్, బీజేపీ అసంతృప్తి వ్యక్తం చేసినా, ఈ నెల 31 వరకు సభ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే రోజూవారీ ఎజెండాపై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్, బీజేపీ కోరాయి. అయితే ఎజెండాపై ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తామని ప్రభుత్వ పక్షం ప్రకటించింది.

**మొదట తెలంగాణకు కేటాయింపులు లేకపోవడంపై తీర్మానం**

బీఏసీలో నిర్ణయించిన మేరకు బుధవారం ఉద యం 10 గంటలకు ప్రారంభమయ్యే శాసనసభలో ప్రశ్నోత్తరాల అనంతరం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేకపోవడంపై తీర్మానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అంశంపై చర్చించి కేంద్రానికి తీర్మానం పంపుతారు. అనంతరం రుణమాఫీ అంశంపైనా స్వల్పకాలిక చర్చ జరిగే అవకాశముంది. ప్రశ్నోత్తరాల్లో భాగంగా పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, గ్రామపంచాయతీలుగా తండాలు, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ సిబ్బంది, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వంటి అంశాలు ప్రస్తావనకు రానున్నాయి. ఈ నెల 25న ఉదయం 11 గంటలకు శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనమండలిలో మంత్రి డి.శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశపెడతారు. ఈ నెల 26న అసెంబ్లీకి విరామం ప్రకటించి.. తిరిగి 27న బడ్జెట్‌పై చర్చ ప్రారంభమవుతుంది. 28న సమావేశాలకు విరామం ప్రకటించి తిరిగి 29 నుంచి 31వ తేదీ వరకు మూడు రోజుల పాటు బడ్జెట్‌పై చర్చ కొనసాగుతుంది. చివరి రోజు ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించిన తర్వాత అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడుతుంది. కాగా శాసనమండలిలోనూ మంగళవారం చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన మండలి బీఏసీ సమావేశం జరిగింది

# ద్రవ్యలోటు కట్టడిలో విజయం

## ద్రవ్యలోటు కట్టడిలో విజయం జీడీపీలో 4.9 శాతానికి డౌన్




ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ అంచనాలు 5.1 శాతం కన్నా తాజా లెక్కలు తక్కువగా ఉండడం గమనార్హం. రెవెన్యూ వసూళ్లు బాగుండడం దీనికి ప్రధాన కారణం. 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి ద్రవ్యలోటును 4.5 శాతానికి కట్టడి చేయాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నట్లు ఫిబ్రవరి మధ్యంతర బడ్జెట్‌లో ఆర్థికమంత్రి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

**ఆదాయాలు రూ.32.07 లక్షల కోట్లు .. వ్యయాలు రూ.48.21 లక్షల కోట్లు**

రుణాలు మినహా రిసిట్స్ రూ.32.07 లక్షల కోట్లుగా ఉంటుందని తాజా బడ్జెట్ అంచనావేసింది. వ్యయాలు రూ.48.21 లక్షల కోట్లుగా పేర్కొంది. రిసిట్స్ విషయంలో నికర పన్ను వసూళ్ల లక్ష్యం రూ.25.83 లక్షల కోట్లుగా బడ్జెట్ అంచనా. వెరసి ఆదాయాలు%-%వ్యయాలకు మధ్య నికర వ్యత్యాసం రూ.16.14 లక్షల కోట్లుగా ఉంటుందని బడ్జెట్ అంచనా వేసింది. అంటే జీడీపీ అంంచనాల్లో ఇది 4.9 శాతమన్నమాట. తొలి అంచనా రూ.16.85 లక్షల కోట్లకన్నా ఇది తక్కువ.

“2021లో నేను ప్రకటించిన ఆర్థిక స్థిరత్వ బాట మన ఆర్థిక వ్యవస్థకు బాగా ఉపయోగపడింది. వచ్చే ఏడాది లోటును 4.5 శాతం కంటే తక్కువకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించడానికి కట్టుబడి ఉంది. 2026%-%27 నుండి ప్రతి సంవత్సరం ద్రవ్య లోటును పూర్తి కట్టడిలో ఉంచడానికి మా ప్రయత్నం ఉంటుంది. తద్వారా కేంద్ర ప్రభుత్వ అప్పులు జీడీపీతో పోల్చితే క్షీణరేటు మార్గంలో కొనసాగుతాయి” అని ఆర్థికమంత్రి అన్నారు.

**తగ్గిన మార్కెట్ రుణ లక్ష్యం...**

ద్రవ్యలోటు కట్టడి లక్ష్య సాధనకు స్థూల మార్కెట్ రుణ పరిమాణాన్ని కూడా రూ.12,000 కోట్లు తగ్గించడం కీలకాంశం. ఫిబ్రవరినాటి రూ.14.13 లక్షల కోట్ల అంచనాను తాజాగా రూ.14.01 లక్షల కోట్లకు బడ్జెట్ తగ్గించింది. డేటెడ్ సెక్యూరిటీల ద్వారా సమీకరించే స్థూల, నికర మార్కెట్ రుణాలు వరుసగా రూ. 14.01 లక్షల కోట్లు, రూ.11.63 లక్షల కోట్లకు చేరుతాయి. ఈ రెండు సంఖ్యలూ 2024 ఫిబ్రవరి మధ్యంతర బడ్జెట్ అంచనాకన్నా తక్కువ కావడం గమనార్హం. 2023%-%24లో స్థూల మార్కెట్ రుణ పరిమాణం రూ.15.43 లక్షల కోట్లు.

**‘ప్రత్యేక సాయం’తో రాష్ట్రాభివృద్ధికి ఊతం**

కేంద్ర బడ్జెట్‌లో బిహార్‌కు ప్రకటించిన ‘ప్రత్యేక సాయం’వల్ల రాష్ట్రాభివృద్ధికి ఊతం లభిస్తుంది. గతంలో రాష్ట్రం తీవ్ర నిర్లక్ష్యానికి గురవడంతో ‘ప్రత్యేకహోదా’డిమాండ్ వచ్చింది. సాంకేతిక కారణాలవల్ల బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడానికి వీలుకాని పక్షంలో ఏదోరకంగా ప్రత్యేకంగా సాయం ప్రకటించాలని కేంద్రాన్ని కోరాం. గతంలో కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలు కేంద్రంలో అధికారాన్ని పంచుకున్న సమయంలో బిహార్‌కు తగిన నిధులు ఇవ్వలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. మేము అధికారంలోకి వచ్చాకే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోంది.

**- నితీశ్‌కుమార్, బిహార్ ముఖ్యమంత్రి**

**యువత, రైతుల విస్మరించారు**

యువత, రైతుల ప్రయోజనాలను ఈ బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు. బీజేపీ తన ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి రాజకీయఒత్తిళ్లకు తలొగ్గింది. అందులో భాగంగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు వివిధ అభివృద్ధి పథకాలను ప్రకటించారు. దేశంలో అత్యధిక జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్‌కు మాత్రం ఉత్తిచేయి చూపించారు.

ఏపీలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, బిహార్ సీఎం నితిశ్‌కుమార్ నాయకత్వంలోని జేడీ(యూ) పార్టీలు కేంద్ర ప్రభుత్వంలో కీలకమైన మిత్ర పక్షాలు కావడంతో తమ రాష్ట్రాలకు నిధులకోసం ఒత్తిడి తీసుకువస్తున్నారు.

**- అఖిలేశ్ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు**



## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, స్టడీ చైర్స్, నోటు బుక్స్ ఇవ్వాలి.

## పెండింగ్ లో ఉన్న ప్యాకెట్ మనీ విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 23: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం రాత్రి హుజురాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ1, ఎస్సీ2 బాలుర హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ హాస్టల్స్ మొదలై రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు కావాల్సిన వస్తువులు, పెండింగ్ లో ఉన్న ప్యాకెట్ మని ఇవ్వకపోవడం గమనార్హం అన్నారు. ఎస్సీ1 హాస్టల్లో గదులకు దోమల తెరలు లేవని దుప్పట్లు, నోట్ బుక్స్ ఇవ్వాలని ,ఎస్సీ2 హాస్టల్ విద్యార్థులకు దాదాపు మూడు సంవత్సరాలుగా రావాల్సిన ప్యాకెట్ మనీ రావడం లేదని అలాగే దుప్పట్లు, నోట్ బుక్స్, బుట్లు, పరుపులు, స్టడి చైర్ మరియు కొన్ని గదులలో వాటర్ లీక్ అవుతున్నాయని ఆటవస్తులు లేవని అధికారులు, రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ హాస్టల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ , కృష్ణ , అరుణ్, అనుదిప్, తదితరులు పాల్గొన్నారు



## జిల్లా గ్రంథాలయం కేంద్రం ను సందర్శించిన

## తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్

జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంథాలయ కేంద్రం ను తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ సందర్శించి గ్రంథాలయ విద్యార్థులతో మాట్లాడి వారికి కావలసిన అవసరాలను తెలుసుకోని వాటిని త్వరలోనే తీరుస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ సుదీర్, కౌన్సిలర్ సలావుద్దీన్, శెట్టి బాలయ్య, అవేస్ చిస్టీ, మజర్, అతహర్, తయార్, సాయి కిరణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -బీజేపీ జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ హరీష్ పాటిల్.



సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జన సముద్రం ప్రతినిధి:- కథనం 23జులై. ఝరసంగం:- మండలం పరిధిలో జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణలో గత కొన్ని రోజులుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ హరీష్ పాటిల్ మాట్లాడుతూ రైతులు, మహిళలు, మరియు చిన్నపిల్లలు, చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు, తడి చేతులతో విద్యుత్ స్తంభాలకు గాని విద్యుత్ స్విచ్ బోర్డులకు గాని ముట్టరాదు, విద్యుత్ స్తంభం నుండి ఎలాంటి డ్యామేజ్ అయిన వైరులను ఉంటేనే వెంటనే మార్పించాలి, ఈ వర్షం సమయంలో రైతులు బావి కాడికి వెళ్లి మోటార్లను తడి చేతులతో ఆన్ అప్ చెయ్యరాదు చేయరాదు, చెట్లు విద్యుత్ తీగల కింద ట్రాన్స్ఫరాలత దగ్గర ఉండరాదు పశువులను విద్యుత్ పరిసరాలకు దూరంగా ఉంచాలని రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు మోటార్ సైకిల్ పైన వెళ్తున్నప్పుడు వాగులు, వంకలు ప్రవహిస్తున్నప్పుడు వెళ్లే ప్రయత్నం చెయ్యరాదు అని ఆయన కోరారు.



## తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో

## మొండి చేయి చూపడం అత్యంత బాధాకరం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 22:తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో మొండి చేయి చూపడం అత్యంత బాధాకరం అని,అదే బి ఆర్ ఎస్ ఎంపీలు ఉంటే నిధులు విషయంలో వేరే విదంగా ఉండేది అని సైదాపూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియ కన్వీనర్ చల్లూరి రాజు పేర్కొన్నారు. మంగళవారం సైదాపూర్ మండల కేంద్రంలో మాట్లాడుతూ.. తెలంగాణ బిజె పి ఎంపీలు ఏమి చేస్తున్నారని నేను అడుగుతున్న కేంద్ర పదవులు ఇవ్వగానే సరిపోయిందా అదే బి ఆర్ ఎస్ పార్టీ కి 10సీట్లు ఇస్తే ఎలా ఉండేది అని ప్రజలు ఆలోచించాలి .కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఈ దేశానికా లేక బీహార్ ఆంధ్రప్రదేశ్ లకే పరిమితమా. ఆంధ్రప్రదేశ్ లో అమరావతి రూ. 15 వేల కోట్లు. పోలవరం ప్రాజెక్టు, ఉత్తరంధ్ర రాయలసీమ ప్రకాశం ప్రాంతాల అభివృద్ధి కి నిధులు. వైజాగ్ -చెన్నై ఇండస్ట్రీయల్ ఏర్పాటు బీహార్లో రోడ్ల ప్రాజెక్టు లు 26.000 కోట్లు కేటాయించారు కానీ బిజెపి పార్టీని నమ్మి తెలంగాణ ప్రజలు 8 ఎంపీ స్థానాలు కట్టబెట్టారు. గత పార్లమెంట్ ఎలక్షన్ లో తెలంగాణ ప్రజల " 0" సీట్లు ఇచ్చారని దానికి ప్రతిఫలంగా కేంద్రం ప్రవేశపెట్టిన 2024 -25లో బడ్జెట్ లో "0"కేటాయించింది .తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రిలు కిషన్ రెడ్డి బండి సంజయ్ గారు ఉన్నప్పటికీ తెలంగాణకు ఎలాంటి నిధులు రాకపోవడం బాధాకరమని ఒక ప్రకటనలో తెలిపారు

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినంగా జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో పండ్లు, నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ



జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:బువనగిరి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో పండ్లు, నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది, కేక్ కట్ చేసి విద్యార్థుల , మహిళలు మధ్యన ఎంపీ జన్మదినం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టలబాలరాజు మాట్లాడుతూ విద్యార్థి దేశనుండి యూత్ కాంగ్రెస్ నుంచి అంచలంచెలుగా పోరాటం చేస్తూ కేసీఆర్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ఎండగాడుతూ ధర్నా కార్యక్రమం అలాగే సందర్భాల్లో లాటిదెబ్బలు కొట్టినా కూడా పోరాటం ఆపలే ఈరోజు ఆ కష్టా జీవితం భువనగిరి ప్రాంత ఎంపీగా గెలిపించుకోవడం జరిగింది రాష్ట్రము అధికారంలో రాంగనే బస్సు ఫ్రీ మహిళలకు గ్యాస్ 500 ఆరోగ్యశ్రీ అలాగే రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 కల్లా పూర్తవుతుంది ఇప్పుడు లక్ష రూపాయల వరకు రుణము జరిగింది రాబోయే రోజుల్లో రేషన్ కార్డులు గాని పింఛన్లు గాని హౌస్ లోన్స్ ఇంకెన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని కాంగ్రెస్ సేవాదళ్ తరపున తెలియజేస్తున్నాం భువనగిరి పట్టణ అభివృద్ధికి భువనగిరి కిల గాని ప్రాంతంలో ఏ సమస్య వచ్చిన పరిష్కార చేస్తానని అన్నారు ఇవాళ భువనగిరి ఎంపీగా గెలిపించుకోవడం సంతోషకరం భువనగిరి పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందించడానికి కృషి చేస్తారని మరియు కాలేజ్ ఆవరణలో బుక్స్ పంపిణీ చేస్తుంటే ఎంపీ తరుపున మాకు ఒక బోరు వేయించాలని ప్రిన్సిపాల్ కోరినారు కావున వెంటనే వారికి ఎంపీ గారికి తెలియజేస్తాం అని అన్నాం కార్యక్రమం నందు యాదాద్రి జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్. టౌన్ సేవాదళ్ అధ్యక్షుడు ప్రకాష్ ఠాగూర్ రాజు మండల కాంగ్రెస్ కార్యదర్శి తోటకూరి పాండు యాదవ్ బోనగిరి ముద్ర దాస్ సంఘం అధ్యక్షులు బోయిన్ బాలయ్య వీరే రేకారి శ్రీనివాస్పంపిణీ చేయడం జరిగింది మరియు కేక్ కట్ చేసి విద్యార్థుల మధ్యన ఎంపీ జన్మదినం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమం నందు రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టలబాలరాజు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నుంచి అంచలంచెలుగా ఎదిగి ఇవాళ భువనగిరి ఎంపీగా ఎదగడం సంతోషకరం భువనగిరి పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందించడానికి కృషి చేస్తారని మరియు కాలేజ్ ఆవరణలో బుక్స్ పంపిణీ చేస్తుంటే ఎంపీ మాకు ఒక బోరు వేయించాలని అన్నారు .కావున వెంటనే వారికి మంజూరు చేయించాలని కోరుతున్నాం కార్యక్రమం నందు యాదాద్రి జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్. టౌన్ సేవాదళ్ అధ్యక్షుడు ప్రకాష్ ఠాగూర్ రాజు మండల కాంగ్రెస్ కార్యదర్శి తోటకూరి పాండు యాదవ్ బోనగిరి ముద్ర దాస్ సంఘం అధ్యక్షులు బోయిన్ బాలయ్య హీరకర్ శ్రీ నూ చామల సేన మండల అధ్యక్షులు సుబ్బార్ సిద్దేశ్ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రి బ్యాగులు పంపిణీ.




జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణంలో మైనారిటీల డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి, స్కూల్ బ్యాగులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్ పాల్గొని వారు మాట్లాడుతూ విద్యనే మనిషి తరగతికి తొలిమెట్టు అని అన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని సూచించారు, చదువు ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమని, ఆడపిల్లలు ఇంటికే పరిమితం కాకుండా ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని వారన్నారు. మైనారిటీస్ డెవలప్మెంట్ కమిటీ వారు అందిస్తున్న విద్యాసామాగ్రి నీ ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారన్నారు. పేద విద్యార్థులకు విద్యాసామగ్రి అందిస్తున్న కమిటీ సేవలను వారు కొనియాడారు. ఇలాంటి కార్యక్రమా నిర్వహణ ద్వారా విద్యార్థులలో విద్యాపరమైన సూచనలను అందించాలని వారిని ప్రోత్సహించాలని సూచించారు, మైనారిటీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హాఫీజ్ వసీం మాట్లాడుతూ, భువనగిరి పట్టణం లో విద్య మరియు ఆరోగ్యానికి సంబంధించిన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని వారన్నారు విద్యా సామగ్రి పంపిణీ ద్వారా విద్యార్థులలో చదువుపై ఆసక్తి కలిగిస్తున్నామని అన్నారు. గత 20 సంవత్సరాల నుండి పట్టణం లొ విద్యా వెనుకబాటుతనాన్ని తొలగించి విద్యార్థుల్లో ఉన్నత విద్యను అభ్యసించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కమిటి ద్వారా అందజేసే విద్యాసామాగ్రిని సద్వినియోగం చేసుకొని విద్యను మెరుగు పరుచుకోవాలని, విద్యార్థులు తమ సామర్థ్యాలను నిరూపించుకోవాలని ఆయన అన్నారు . పురపాలక సంఘం చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులలో విద్యా సామాగ్రి అందిస్తున్న కమిటీని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 350 మంది విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్లను అందించారు, అనంతరం మైనారిటీల డెవలప్మెంట్ కమిటీ ప్రధానకార్యదర్శి మొయినుద్దీన్ మైనార్టీ డెవలప్ కమిటీ కార్యదర్శి సర్వర్ ,ఈ కార్యక్రమంలో అతిథులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించినట్లు ప్రకటించారు, ఈ కార్యక్రమంలో,భువనగిరి మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు జనాబ్ ఎంఎ హాఫిజ్ వసిమ్ ,మొయినోద్దీన్ ఏండి సర్వర్ , మైనార్టీ డెవల ప్మెంట్ కమిటీ సభ్యులు,ఎండి జవేద్ ఖాద్రి , ఎండి శమ్ షోద్దీన్ , అబ్దుల్ ఘని, మొహ్మద్ ఒవైసి , సుజాఉద్దీన్ , రఫిఉద్దీన్ , జమ్ షీద్ , ముజాయిద్ మజహర్ , యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ అవెజ్. చిస్థి ఎండి అతహర్ ,తదితరులు పాల్గొ న్నారు. పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్స్ ఆసరా పింఛన్లు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ చేయాలి

### నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి




జనసముద్రం జులై 23 (డోర్నకల్ డివిజన్) గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డ్స్, ఆసరా పింఛన్లు ఇందిరమ్మ ఇల్లు,మంజూరి చేయకుండా తాత్సర్యం చేసిందని వెంటనే నూతన ప్రభుత్వం అర్హులైన వారికి మంజూరీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ తో పార్టీ కార్యాలయము నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా నిర్వహించి కార్యాలయ సూపర్నెంట్ కు వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 8 ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డులు అర్హులైన వారికి మంజూరు చేయకుండా ఉండడం వలన అనేక సంక్షేమ పథకాలు ఆయా కుటుంబాలకు అందకుండా పోతున్నాయని, పేదలకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకపోవడం వలన అనేక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని ధరణి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని ధరణి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు పై త్వరితగతిన ప్రభుత్వం దృష్టి సారించాలని,గత ప్రభుత్వంలా కాకుండా సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నూతన ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్,బుడమ వెంకన్న దూది కట్ల సారయ్య కొరియాల వీరన్న బూర్గుల కృష్ణ పద్మావతి జానకి కందుల మల్లమ్మ బాదావత్ రాధా తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న బయ్యారం పోలీసులు.

### జన సముద్రం న్యూస్ పత్రిక కథనాల ప్రకారం స్పందించిన గార్ల బయ్యారం సీఐ రవికుమార్.

### మహబూబాబాద్ నుండి ఇల్లందు వెళ్లే ప్రధాన రహదారిపై కొత్తపేట గ్రామంలో గుంతలు పూడ్చిన బయ్యారం పోలీస్ బృందం.



జనసముద్రం న్యూస్ జులై 23 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సత్యనారాయణపురం నుండి నామలపాడు వరకు గల ప్రధాన రహదారిపై విపరీతంగా రోడ్డు డామేజ్ అయి గుంతలు ఏర్పడినవి గత మూడు రోజుల కిందట పత్రిక కథనాల ప్రకారం ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అనే వార్త కి చలించిన బయ్యారం పోలీస్ బృందం ఈ గుంతల వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఎస్పీ గారి ఆదేశాల మేరకు బయ్యారం పోలీస్ మానవత్వం చాటుకున్నారు గార్ల బయ్యారం సీఐ రవికుమార్. బయ్యారం నూతన ఎస్సై తిరుపతి స్పందించి వచ్చిన మూడు రోజులకే మానవత్వం చాటుకున్నారు. వాహనదారులు ఈ గుంతల వల్ల బండ్లు స్కిడ్ అయి ఎన్నో యాక్సిడెంట్స్ కావడంవల్ల ఇకనుంచి ఎవరూ ఇబ్బంది పడకూడదని బయ్యారం సీఐ ఎస్ఐలు దగ్గరుండి ఆ గుంతలను పూడిపించారు గంధంపల్లి కొత్తపేట గ్రామ ప్రజలు పోలీస్ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు వాహనదారులు బయ్యారం పోలీసులకు హ్యాట్సాప్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గార్ల బయ్యారం సీఐ రవికుమార్ నూతన ఎస్సై తిరుపతి సీఐ గన్మెన్ శ్రీను కానిస్టేబుల్ రమేష్ విజయ్ మరియు పోలీసు బృందం తదితరులు పాల్గొన్నారు.



## బీబీనగర్ టోల్గేట్ వే బ్రిడ్జి పై కేసు నమోదు

జన సముద్రం జిల్లా ప్రతినిధి,, బీబీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద ఉన్న కాంటాలో అవకతవకలు జరుగుతున్నాయని తెలంగాణ స్టేట్ లారీ వెల్ఫేర్న్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం జిల్లా మెట్రాలజీ అధికారి వెంకటేశ్వర్లు కాంటాను తనిఖీ చేసి అవకతవకలు జరుగుతున్నాయని గుర్తించి కేసు నమోదు చేసినట్లు అధికారి తెలిపారు. తదుపరి పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఈ కాంటాలో సుమారు నాలుగు టన్నుల మేరకు ఎక్కువగా చూపిస్తూ లారీ యజమానులను తీవ్రంగా నష్టపరిచిందని ఆవేదన చెందారు. ఇటీవల నిబంధనల ప్రకారం ఇసుక రీచ్ ల నుండి లారీల లోడుతో వెళ్తున్న ఓ 12 లారీలను శుక్రవారం బీబీనగర్ టోల్గేట్ వద్ద అధికారులు తనిఖీలు నిర్వహించి ఈ కాంటాపై తూకం వేయగా..ఈ కాంటాలో అవకతవకులూ ఉన్నాయి ఈ కాంటాలో తూకం వద్దు అంటూ డ్రైవర్లు యజమానులు అధికారులతో మొరపెట్టుకున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా దురుసుగా ప్రవర్తిస్తే డ్రైవర్లను యజమానులపై కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తూ.. అదే కాంటాపై తూకం వేసి లారీలపై కేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ కాంటాపై గతంలో కూడా అవకతవకలు జరుగుతున్నాయని మొరపెట్టుకున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా తనిఖీలలో భాగంగా అదే కాంటాపై తూకం వేయడంతో లారీ యజమానులు అధిక పెనాల్టీలు చెల్లించి తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇకనైనా అధికారులు లారీ యజమానులకు న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ అడ్డా కాసుల మహేష్ గౌడ్, సంతోష్ యాదవ్, ముక్కర్ల స్వామి రమేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గ్రంధాలయం చైర్మన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన

### –టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రఫీయొద్దీన్ ఘోరి

జన సముద్రంభువనగిరి, టౌన్:ఃు తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ డాక్టర్ ఎండి రియాజ్ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి రఫీ దిన్ గౌరీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని పాడి నగర్ లో ఉన్న ఉర్దూ గ్రంథాలయంలో మౌలిక సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తీసుకొని రావాలని. చైర్మన్ ని కోరారు అదేవిధంగా గ్రంథాలయంలో ఉర్దూ మీడియం విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులోకి తీసుకొని వచ్చి గ్రూప్ వన్ గ్రూప్ టు ఇతర కాంపిటీటివ్ ఎగ్జామ్ లకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన,రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ అతి త్వరలో బోనగిరి పట్టణంలో,ఉన్న ఉర్దూ గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతానని సానుకూలంగా స్పందించాలని అన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం లో వేధిస్తున్న సిబ్బంది కొరత,

కామేపల్లి , జనసముద్రం, జులై 23 : కామేపల్లి తహసీల్దార్ కార్యలయంలో ముఖ్యమైన పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. దీంతో ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కీలకమైన డిప్యూటీ తహసీల్దార్, ఎంఆర్ఐ–1 , నెలలు తరపడి ఖాళీగానే ఉన్నాయి. గత నెల లో డిప్యూటీ తహసీల్దార్ పదవి విరమణ చేసి న్నారు. ఆ స్థానాన్ని ఇంకా భర్తీ చేయలేదు. ఆరు నెలల గా ఏఆర్ఐ సస్పెండ్ అయ్యి వెళ్లారు. ప్రస్తుతం సిబ్బంది కొరతను ఆసరాగా చేసుకున్న రియాల్టర్లు రాత్రి, పగలు అనే తేడాలేకుండా ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్‌ను తరలించుకోని ప్లాట్లల్లో చదును చేస్తున్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో విచారించాల్సిన అధికారులు, తగినంతమంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క రే "ఆర్ ఐ "కావటం తో పని భారంతో మండల రెవెన్యూ గ్రామాలు చూసుకోవడంతో సరిగా మండల ప్రజలకు అందుబాటులో సక్రమంగా ఉండలేక పోతున్నారు. దీంతో తహసీల్దార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పై పనిభారంలో తలమునకలై ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండల ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

## అన్ని వర్గాల ప్రజలకు అండగా మోడీ 3.0 బడ్జెట్

### రాముల కుమార్ మండల అధ్యక్షులు, హుజురాబాద్



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 23: కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి ఏర్పడ్డాక మంగళవారం రోజు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ పై స్పందించిన బిజెపి హుజురాబాద్ మండల అధ్యక్షుడు రాముల కుమార్ గారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, దానికి అనుగుణంగా మంగళవారం రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని రాముల కుమార్ కితాబిచ్చారు. ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలనే ఉద్దేశంతో, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకరావడానికి బడ్జెట్ లో పెద్దపీట వేయడం జరిగిందని సంతోషించారు. మహిళా సాధికారత దిశగా మహిళలను ప్రోత్సహించడం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపారని, బడ్జెట్ లో మహిళలకు అత్యధిక నిధులు కేటాయించడం దానికి నిదర్శనమని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉత్పత్తి సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక వసతులు, పరిశోధన అభివృద్ధి, అత్యధిక సంస్కరణలు, తదితర అనేక విషయాలను పరిధిలోకి తీసుకొని కేంద్ర బడ్జెట్ ను రూపొందించాలని, దీని ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తుందని రాముల కుమార్ అన్నారు. ఈ బడ్జెట్ ను దేశ ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.




## మధ్యాహ్నం భోజనం కార్మికుల వేతనాలు చెల్లించాలి

కామేపల్లి జన సముద్రం జులై 23:

పెండింగ్ లో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికుల వేతనాలును చెల్లించాలిని ప్రభుత్వాన్ని సిఐటియూ నాయకురాలు డిమాండ్ చేశారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్నం భోజనం కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం తహసిల్దార్ సుధాకర్ కి వినతి పత్రంఅందజేశారు. ఈసమావేశంలోమాట్లాడాతూ పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించి, మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసినారు.

# గ్రామపంచాయతీలకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి

### ఎప్.టి.ఎల్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్న నిర్మాణాన్ని వెంటనే ఆపాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ కొండమడుగు నర్సింహ డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా జులై.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:–గత మార్చి నుండి గ్రామ పంచాయతీల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి,మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వము నుండి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో గ్రామాలలో చాలా సమస్యలు పేరుకపోయాయని,అభివృద్ధి కుంటుపడిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని, గ్రామ చెరువు పరిదిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణం చేస్తున్న మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.మంగళవారం సిపిఎం అనాజిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి పంచాయతీ కార్యదర్శి స్వాతికి వివిధ సమస్యలను పరిష్కరించాలని మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలన,నిధుల లేమితో గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు,డ్రైనేజీ,గడ్డి,గాధం,దోమలు,కోతులు,కుక్కల బెడదలతో ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటూ రోగాల పాలవుతున్నారని అన్నారు.వీధిలైట్లు కాలిపోయిన,దోమల మందు పిచికారి చేయాలన్న,మంచినీళ్ల మోటర్ కాలిన,పైపులైను పగిలిన డబ్బులు లేక పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి పెట్టవలసి వస్తుందని పెట్టలేని పరిస్థితి ఉన్న కాడ అభివృద్ధి కుంటిపడిందని ఆవేదన వెలిబుచ్చారు.అనాజిపురం గ్రామంలో పాటి మీద ఇళ్ళ మధ్యలో ఉన్న కాలువ మురికి దుర్గంధం కొడుతూ తరచూ ప్రజలు చిన్నపిల్లలు ప్రమాదాలకు గురవుతున్నారని తక్షణం అవసరం లేని కాలువను పూడ్చాలని అన్నారు.ఇంకా గ్రామంలో అక్కడక్కడ పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనెజ్ ని పూర్తి చేయాలని,అనేకమంది నిరుపేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు లేక ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నారని ప్రభుత్వము ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,అర్హత కలిగిన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంకా అర్హత ఉండి పెన్షన్స్ రాని వారందరికీ అన్ని రకాల పెన్షన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వము తక్షణము గ్రామ సభ పెట్టి తగిన నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్,మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్,గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపూరం వెంకటేష్ ,సిపిఎం నాయకులు ప్రజలు యండి.జహంగీర్,కడారి క్రిష్ణ,ముచ్చపతి బాలయ్య,పిట్టల వెంకటేష్,బొల్లెపల్లి పరమేష్,మొగిలిపాక సుధాకర్,బొల్లెపల్లి క్రాంతి,సత్యనారాయణ,మావురం నర్సింహ,గౌరమ్మ,సతమ్మ,గోగు ఐలయ్య,యండి.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధతో చదవాలి.. లక్ష్యం సాధించా

### జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ఉద్బోధ

### మండలంలోని పలు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ



జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 23 : (కోహెడ ప్రసాదరావు) విద్యార్థులు శ్రద్ధతో చదివి లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థులకు ఉద్బోధించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని కోహెడ, శనిగరం, కాచాపూర్, సోమవారం పల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ మను చౌదరి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కోహెడ మండలంలోని శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోహెడ ఉన్నత పాఠశాల మరియు శనిగరం, కాచాపూర్, సోమరంపల్లి ప్రాథమిక పాఠశాలలను సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సందర్శించి, తరగతి గదులలో విద్యార్థుల యొక్క విద్యా ప్రగతిని పరిశీలించారు. శనిగరం హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పైన కొన్ని ప్రశ్నలు వేసి విద్యార్థుల అను పరీక్షించారు. పార్ట్స్ ఆఫ్ స్పీచ్ అని వేటిని అంటారని, నౌన్, ప్రొనౌన్, వర్బ్ మొదలైనవి అంటే ఏమిటని, మీకు ఏ, ఏ సబ్జెక్ట్స్ అంటే ఇష్టం అని, భవిష్యత్తులో మీరు ఏం కావాలనుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు చాలా చక్కగా సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. విద్యార్థులు ఇంగ్లీష్ చక్కగా నేర్చుకోవడానికి గ్రామర్ బుక్స్ ను మెయింటైన్ చేసుకోవాలని, నేను మాత్రం (వెన్ అండ్ మార్టిన్ ఇంగ్లీష్ గ్రామర్ బుక్ ను ఉపయోగించుకునే వాడినని తెలుపుతూ, విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చక్కని గ్రామర్ బుక్ ను వినియోగించుకునేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారో ముందే నిర్ణయించుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా చదివి ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు . శనిగరం అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారితో కూడా ఫ్లాష్ కార్డ్స్ ను, బుక్స్ ను చదివించి వారి విద్యా స్థాయిని కూడా తెలుసుకోవడం జరిగింది. శనిగరం హైస్కూల్లో నిర్మాణం పూర్తయిన డైనింగ్ హాల్, అడిషనల్ క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ ను కాంట్రాక్టర్ పాఠశాలకు హైండోవర్ చేసేలా చూడాలని పాఠశాలకు కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్ ను మంజూరు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం సరళ కలెక్టర్ ను కోరారు.అదేవిధంగా కాచాపూర్, సోమారపల్లి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని తెలియజేశారు, పాఠశాలలకు అవసరమైన కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను, అదేవిధంగా ఉపాధ్యాయులను కూడా ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు రామస్వామి, రంగనాథ్ లు, మండల విద్యాధికారి యాదవ రెడ్డి, ఎంఎన్ఓ పద్మయ్య, వివిధ పాఠశాలల ప్రధా నో పాధ్యాయులు ఎం.సరళ, ఎండి మెహమూద్, కే.కన్యాకుమారి, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాద్ జయంతి వేడుకలు



జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 23 బీ (కోహెడ ప్రసాదరావు)స్వతంత్ర సమరయోధుడు చంద్రశేఖర ఆజాద్ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ 119వ, జయంతి వేడుకలు సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ సూతారి కనుకయ్య హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన చంద్రశేఖర్ ఆజాద్ తెల్లవారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. సహాయ నిరాకరనోద్యంలో పాల్గొని పదేళ్లకే జైలు ఊసలు లెక్కబెట్టిన ఆజాద్ అతర్వాత విప్లవ పథంకగా ఎంచుకుని హిందూస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ స్థాపించారు. 1931 ఫిబ్రవరి 27న తనని తానే కాల్చుకుని దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. వారి ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కనుకయ్య పిలుపునిచ్చారు. కూరెల్ల గ్రామ పంచాయతీ రైతు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు పంగ కిషన్, రాజు, గద్దెల రమేష్, పంగ రాజ్ కుమార్, ట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పంగ మల్లికార్జున, బందెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య నగర్. కనకయ్య నగర్.

## జయశంకర్ కాలనీ దొరన్న కాలనీ.లో నాట్లు వేస్తూ పాటలు పాడి నిరసన కార్యక్రమం చేపట్టిన కాలనీవాసులు



.మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 23 గత 11 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించాలంటూ సీ.పీ.ఐ. ఏం.ఎల్.(న్యూ డేమొక్రసి) పార్టీ ఆధ్వర్యంలో రహదారి పై కాలనీ మహిళలు వరి నాట్లు వేసి నిరసన చేపట్టిన సంఘటన. మహబూబాబాద్ జిల్లా కేంద్రంల. దొరన్న కాలనీ. కనకయ్య నగర్. జయశంకర్ కాలనీ. బట్టు అంజన్న. కాలనీవాసులు.మౌలిక వసతులు కల్పించాలని నినాదాలు చేశారు .ఈ సందర్భంగా సీ.పీ.ఐ(ఏం.ఎల్)న్యూ డేమొక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ వర్షాలు పడితే రహదారులు మొత్తం బురద మయంగా మారి మడుగులను రోడ్లు పై ఇతరుల నీరు నిండుతాయని అలాగే రాత్రి వేళలో రహదారి పై నడవాలంటే విష పురుగులతో ప్రజలంతా భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కాలనీలో అంతర్గత రహదారులు , తాగునీరు , విద్యుత్ , విద్య మురుగు కాల్వల వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు . కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవ్వరూ పట్టించుకోలేదని వాపోయారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ , పార్లమెంటు సభ్యులు పోరి క బలరాం నాయక్ స్పందించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు . ఈ నిరసన కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు ఆరేల్లి కృష్ణ సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు .

# భువనగిరిలో దళిత డిక్లరేషన్ స్పష్టతపై జిల్లా సదస్సు



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత డిక్లరేషన్ పై వచ్చే బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత ఇవ్వాలని,ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక ప్రగతి నిధి సమగ్రంగా అమలు చేయాలని జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.దళిత డిక్లరేషన్ ప్రకారం ఎస్సీలకు 18%, ఎస్టీలకు 12% రిజర్వేషన్లను పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య, శివలింగం, కృష్ణ,సుదర్శన్,ఇటుకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

జనసముద్రం జిల్లా ప్రతినిధి, బీ- భువనగిరి మండలంలోనీ రామకృష్ణపురం గ్రామంలో చామల యువసేన నాయకులు హీరేకర్ శ్రీను ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామాల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మహిళా రైతులు, వ్యవసాయ క్షేత్రం వద్ద ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని అన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిరి మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐయూత్ కాంగ్రెస్ నుంచి ఎదిగి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని భువనగిరి పార్లమెంటు ఎంపీగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పుట్ట గిరీష్ కుమార్ గౌడ్, బోయిన బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగరావు, సుబ్బు సిద్దులు, పన్నాల మల్లికార్జున్ రెడ్డి, సేవాలాల్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, గోపె ఎల్లయ్య, నరసింహ, శ్రీను, సురేష్, ఎల్లారెడ్డి, మహిళా కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మృతి చెందిన కొమురయ్య ఘన నివాళి అర్పించిన టి జి పి ఎ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు..

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 23:జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో గంగారపు కొమురయ్య సోమవారం రాత్రి మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టీజీపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు వెళ్లి కొమురయ్య మృతదేహానికి పూలవాలవేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా తమ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి దుఃఖంలో ఉన్న వారికి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కోడిపాక కృష్ణమూర్తి గంగార రమేష్ రామ్మూర్తి గంగారం రాజు రామ్ చందర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు







## ఎల్ఓసి లను అందజేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి:-అనారోగ్యంతో హైదరబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న భూదాన్ పోచంపల్లి పట్టణం ముక్తాపూర్ కి చెందిన భాగ్యలక్ష్మీ కి 2,50,000/-రూపాయల ఎల్ఓసి ని,భూధాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన నందిని కి 1,50,000/- రూపాయల ఎల్ఓసి ని,భువనగిరి పట్టణానికి చెందిన దోనకొండ గణేష్ కి 2,50,000/- రూపాయల ఎల్ఓసి ని చికిత్స నిమ్మిత్తం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేసారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం బహుకరణ దేవరకొండ ఎంపీడీవో ఇన్చార్జ్ నీలిమ మేడం కు అందజేత

జనసముద్రం దేవరకొండ జులై : 23 ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర బిఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాన్ని బహుకరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆరె కంటి యేసయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర ఆంజనేయులుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫీసులో ప్రతి డిపార్ట్మెంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని వారు గత కొంతకాలంగా ప్రతి గవర్నమెంట్ ఆఫీసులలో అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరిస్తున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది

# రైతులకు సాగునీరు అందించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి



జులై 23 (జనసముద్రంన్యూస్ చింతపల్లి )అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చింతపల్లి మండల పరిధిలోని పి. కె మల్లేపల్లి గ్రామంలో వింజమూరి అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా పల్లా నరసింహారెడ్డి హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికా లేకుండా ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించి, బీడు భూములను సస్యశ్యామలం చేయాలని కోరారు. షరతులు లేకుండా కట్ ఆఫ్ తేదీలను ఉపసంహరించుకొని రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. 6 గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేసి, పార్టీలకు అతీతంగా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలము అందించాలన్నారు. అర్హులైన వారికి పింఛన్లను, ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు సాంభా శంకర్, గ్రామ శాఖ కార్యదర్శి ఐతపాక సైదులు, సహాయ కార్యదర్శి ఘనిపల్లి జితేంద్ర, శ్రీకృష్ణ, మల్లయ్య, రామకృష్ణ, కిష్ణయ్య, మల్లయ్య, జంగయ్య, విష్ణు, గోపాల్, లచ్చయ్య, దశరథం, బిక్షమయ్య, కొండయ్య, రామచంద్రం, లక్ష్మమ్మ, పర్వతాలు, యాదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన తంగళ్ళపల్లి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక భువనగిరి పట్టణంలో 2017 సంవత్సరం నుండి ప్రభుత్వం మంజూరు చేసిన అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఒక ప్రైవేట్ భవనంలో కోన సాగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో తల్లిదండ్రులు లేని పిల్లలకు,అనాథ,డ్రాప్ అవుట్,స్కూల్ మధ్యలో మానేసిన విద్యార్థులకు ప్రతి జిల్లాలో సెమీ హర్బన్ పాఠశాలను ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యా బోధనతో పాటు హాస్టల్ వసతులు కల్పిస్తున్నారు.ప్రతి పాఠశాలలో వంద మంది విద్యార్థులకు విద్యా బోధన అందించే విధంగా ఏర్పాట్లు చేశారు.అయితే ఇటీవల భువనగిరి సెమీ హర్బన్ పాఠశాలలో మౌలిక వసతులపై ఫిర్యాదులు చేయడం జరిగింది.మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగేళ్లపల్లి రవికుమార్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి గదులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మేను మౌలిక వసతులను విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తంగేళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభించి 40 రోజులు పైగా గడిచిన విద్యార్థులకు కోడి గుడ్డు పెట్టడం లేదని,విద్యార్థులకు పౌష్టికాహారం అంద డం లేదని,ప్లే గ్రౌండ్ ,లేకపోవడం,విద్యార్థులకు చిన్న చిన్న గదులలో,విద్యా బోధన,అందులోనే హాస్టల్ కొనసాగడంతో,విద్యార్థులు అసౌకర్యానికి గురి అవుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు విద్యార్థులకు,మేను ప్రకారం భోజనం అందే విధంగా చూడాలని,విద్యార్థులకు అనువైన పాఠశాలలో మౌలిక వసతులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.వర్షాకాలంలో సిజనల్ వ్యాధులు సోకకుండా దోమలు వ్యాప్తి చెందకుండా దోమల నివారణ నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలల హక్కుల నాయకుడు కడారి వెంకటేష్,వినోద్,నాగులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు

తుంగతుర్తి ప్రతినిధి జులై 23 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రాంగణం ముందు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో....... కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, పెద్దబోయిన అజయ్, అక్కినపల్లి రాములు, చీకటి వెంకన్న, బత్తుల జలంధర్, గుగులోతు భాస్కర్, యాకన్న, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు బొంకూరి రమేష్, బొంకూరి రంజిత్, బొంకూరి జలంధర్, మరికంటి అశోక్, బొంకూరి నాగయ్య, కొండగడుపుల ఎల్లయ్య, దంతాలపల్లి మనోజ్, తడకమల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం లేని బడ్జెట్.

### కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల వెంకన్న




తుంగతుర్తి ప్రతినిధి జులై 23 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం నుంచి పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం లేదని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఏడాది పాటు ఆందోళన చేసిన సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీల ప్రస్తావన ఈ బడ్జెట్ లో లేకపోవడం దేశంలో ఉన్న రైతాంగాన్ని మోసం చేయడమేనని ఆరోపించారు.వ్యవసాయ రంగానికి నిధులుపెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధులు కేటాయింపు సరిగా లేదన్నారు. బడా కార్పొరేట్ శక్తులకు ఈ బడ్జెట్ లో రాయితీలు కల్పించారని ఆరోపించారు.రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర గురించి ప్రస్తావన లేదన్నారు.



## సోలిడార్ మూగ చెవిటి పాఠశాలకు ఇడ్లీ పాత్ర, మిక్సి అందజేత లయన్స్ క్లబ్ దేవరకొండ,లయన్స్ క్లబ్ సహస్ర వారి సౌజన్యం తో

జనసముద్రం దేవరకొండజులై :23మానసిక వైకల్యం శరీరానికే కానీ మనస్సుకు కాదని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం భిక్షమయ్య యాదమ్మ అన్నారు. బిక్షమయ్య యాదమ్మల కుమార్తె ఈపూరి వర్ష, అనిల్ కుమార్ దాతృత్వంతో ఆర్థిక సహాయంతో మంగళవారం కొండమల్లేపల్లిలోని మూగ చెవిటి పాఠశాలలో ఇడ్లీ పాత్ర మిక్సిని అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ, లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని మానసిక వికలాంగుల మన్న విషయాన్ని మరిచి పోటీరంగంలో ముందుకు దూకాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ అధ్యక్షులు వసుకుల సత్యనారాయణ,లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ పార్వతి, జోన్ చైర్మన్ బిక్షమయ్య ,లయన్స్ క్లబ్ సెక్రెటరీ సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్, లయన్ సభ్యులు శిరందాసు కృష్ణయ్య, కుంచకూరి లక్ష్మణ్ ,వనం శ్రీను, దినేష్, లకుమారపు మల్లయ్య, పాఠశాల సిబ్బంది సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్న కేంద్ర బడ్జెట్లో రాష్టానికి గుండు సున్నానే మిగిలింది

### తడక మల్ల రవికుమార్ బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు



తుంగతుర్తి ప్రతినిధి జులై 23 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో తడకమళ్ళ రవికుమార్ బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన 2024-2025 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో తెలంగాణ రాష్టానికి పెద్ద గుండు సున్ననే మిగిలిందని బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు మంగళవారం నాడు అయినా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి 8మంది కాంగ్రెస్ పార్టీ నుండి 8మంది ఎంఐఎం పార్టీ నుండి ఒకరు మొత్తం 17 మందిని ప్రజలు పార్లమెంట్ కు పంపించారాని అందులో ఎన్ డి ఎ ప్రభుత్వం నుండి బిజెపి ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు కేంద్ర మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్టానికి మాత్రం ఈ బడ్జెట్లో నిరాశయే మిగిలిందని పేర్కొన్నారు పక్క రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు మాత్రమే ఎన్ డి ఎ ప్రభుత్వం బడ్జెట్లో వేల కోట్ల నిధులను కేటాయించినట్టు స్పష్టంగా తెలుస్తుందని ఆ రాష్ట్రాలను చూసైనా బిజెపి కాంగ్రెస్ పార్టీల ఎంపీలు మంత్రులు బుద్ధి తెచ్చుకొని తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్లో కొట్లాడాలని డిమాండ్ చేశారు

## రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులకు ఇంటింటా ఇన్నోవేటర్ అవగాహన సదస్సు



చొప్పదండి(జనసముద్రం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి గారు ప్రత్యేక చొరవతో ఈరోజు సైనిక పాఠశాల రుక్మాపూర్ విద్యార్థులకు కలెక్టర్ గారి సిబ్బంది ద్వారా ఇంటింటా ఇన్నోవేటర్ ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు తమ స్వీయ నైపుణ్యాలను ఉపయోగించుకొని స్థానికంగా ఉన్న వివిధ సమస్యలను అధిగమించేలా ముఖ్యంగా సూక్ష్మ, మధ్యతరహా మరియు వ్యవసాయ పరిశ్రమ రంగాల్లో పురోగతి సాధించేలా నూతన ఆవిష్కరణలను చేపట్టే విధంగా సూచించడం జరిగింది. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉండి విద్యార్థులలోని సృజనాత్మకతను గుర్తించి ఔత్సాహికమైన విద్యార్థులకు తగు శిక్షణఇచ్చే ఒక ఉపాధ్యాయుడ్ని అంబాసిడర్గా నియమించాలని సూచించారు. ఈవిధంగా విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసేటువంటి సదుద్దేశ్యంలో భాగంగా కార్యక్రమాన్ని చేపడుతున్న చేపడుతున్న కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి గారికి డైరెక్టర్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు.



## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహణ

మహబూబాబాద్ జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం 23జూలై 2024 గంగారం మండల కేంద్రంలో ఈ రోజు డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం ను వైద్య సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి నిర్వహించారు ఇందులో భాగంగా ప్రజలు నివసించే ఇండ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చూచించారు ఇండ్లు మరియు ఇండ్ల పరిసరాలు రోడ్ల మీద గుంతలలో టైర్స్ కొబ్బరిబోండాలు పాత డ్రమ్ములు వంటి వాటి లో నీరు నిల్వ ఉంటే వాటిలో దోమలు లార్వా తయారై వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదులైన మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా నిర్వహించే డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం లో నిల్వ ఉన్న నీటిని తొలగించి ఇండ్ల పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి నిల్వ ఉన్న నీటిలో దోమ లార్వాను నిర్మూ లించడానికి టెంపాస్ ను వేసి శానిటేషన్ తో డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది పి.రమాదేవి ఈ.నిర్మల సిహెచ్.రజిత జీపి సిబ్బంది మొల్కాం శ్రీకళ జి.నర్సయ్య జె.వెంకన్న కె.ముత్తయ్య పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా..

### తెలంగాణా పై కేంద్రం వివక్ష - ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



జనసముద్రం జిల్లా ప్రతినిధి:-ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి నిధులు తేలేకపోయారుతెలంగాణా కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలికేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి చూపారని రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించ పోవడం పై ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీ ని నిధులు కేటాయించలని అడిగినా మోడీ సర్కారు తెలంగాణా పై దయ చూపలేదన్నారు.. తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్ లో రాష్ట్ర ప్రాజెక్ట్ లకు మొండి చేయి చూపిందని కేంద్రం తెలంగాణా పై వివక్ష చూపుతుందని రాష్ట్రం లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లు ఉన్నా తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోవడం పై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. తెలంగాణా పై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రం తో కొట్లాడి తెలంగాణా కు నిధులు తేవాలని కోరారు లేకపోతే రాజీనామా చేయాలన్నారు, మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ లో నిధులు మల్లింపుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీ లు అసలు ఏమి పట్టించుకుంటున్నారు తెలంగాణ కు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.



## జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ ను కలిసిన గంకల కవిత అప్పారావు

### -వార్డు అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ నూతన కమిషనర్ ను కోరిన గంకల కవిత అప్పారావు

జనసముద్రం న్యూస్, కప్ప రాడ,కంచరపాలెం,విశాఖపట్నం,జూలై23,జీవీఎంసీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.సంపత్ కుమార్ ను మంగళవారం నాకు ఉదయం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జీవీఎంసీ పరిధిలో 48వ వార్డు కొండవాలు ప్రాంతం కావడంతో చాలా సమస్యలు నెలకొని ఉన్నాయని కావున అభివృద్ధి పనుల నిమ్మితం సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఈ విషయమై జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ స్పందించి అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తామని అన్నట్లు గంకల తెలిపారు.



## తుఫాను ప్రభావం వలన కొన్ని గ్రామాల ప్రజలపాట్లు?

### పి. మా కవరం-కొయ్యూరు, మండలం

జన సముద్రం న్యూస్ తేదీ 23అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంఛార్జి:-డి .ఎం. కె. స్వామీ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు,పోలాలు- చెరువులు కుంటలు బావులు, నిండాయి గెడ్డలు పొంగి పారాయి అందువలన కొన్ని ప్రాంతాలలో ,,అల్లూరి సీతారామరాజు జిల్లా లోని ప్రజలు ప్రయాణం, చేయటానికి కూడా వీలు లేదు ఊ రుదాటి అవతలకు వెళ్ళే దారిలేదు ఇలాంటి ఇబ్బందులు, పడుతున్నారు కొన్ని ప్రాంతాలలో ప్రజలు అనగా పి. మా క వరం, ప్రక్కన కొయ్యూరు మండలం లోనివసించే ప్రజలు గత నాలుగు రోజులుగా ప్రయాణాలు లేవు నిత్యావసర సరుకులు తెచ్చు కొనే వీలు లేదు, ఈ రోజున ప్రారంభం అయింది రహదారి మరల ప్రజలు ప్రయాణం చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు పని జరుగుతోంది ఏ సమయములో మరల వర్షం పడిన గ్రామాలలో ఉన్నా ప్రజలు ప్రయాణం చేయటానికి ఇబ్బందీ అవ్వద్ది, వరుణుడుకనిక రించాలి అప్పుడు మరలా ఏ ద విధి గా ప్రయాణం, చేయటానికి అనుకూలం అవుతుందిఈ విషయ ము లో మండల పరిధిలోని ఉన్నా ఉన్నత అదికారులు కూడా ప్రజల సమస్యలా కోసము చొరువ తీసుకోని ప్రజల పక్షంలో సంభందిత అధికారులతో,మాట్లాడి త్వరగా వంతెనలు నిర్మించే విధముగా,, సహయ సహకారాలు అందించాలని కోరారు ప్రజలు రహదారుల శాఖ అధికారులు కూడా నత్త నడక లా పనులూ చేయకుండాపనులు పటిష్ట స్థితిలో త్వరగా వంతెనలు నిర్మించే విధముగా సంభందిత సిబ్బందినీ సలహాలు, సూచనలు ఇచ్చి త్వరగా పూర్తీ చేసే విధానం త్వరపెట్టాలని ప్రజల ఆలోచనలు. వారి హృదయ స్వదన. వర్షా కాలంలో పనులు వేగవంతం చేయాలని కోరారు ప్రజలు.



## 31వ వార్డు లో జరిగిన

### పరలోక ధ్వని ప్రార్ధన మందిర ప్రతిష్టా మహొత్సవం

జనసముద్రంన్యూస్, జులై 23, పల్నాడు జిల్లా,మాచర్ల.పట్టణంలోని 31వ వార్డులో పరలోక ధ్వని ప్రార్ధన మందిరం ప్రతిష్టా మహొత్సవం కన్నులు పండువుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు తదితరులు హాజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి.., టీడీపీ పట్టణ అధ్యక్షులు దుర్గారావు మాట్లాడుతూ.. త్యాగనిరతికి ప్రతీకగా నిలిచిన ఏసుక్రీస్తు మార్గంలో క్రైస్తవులందరూ నడుచుకోవాలని సందేశమిచ్చారు. అనంతరం దుర్గారావును చర్చి ఫాస్టర్ పేతూరు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, చర్చి నిర్వాహకులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం - సాగు హక్కులు కోల్పోతున్న దళిత, గిరిజన రైతన్నలు - ఏపీ గిరిజన సంఘం జిల్లా కమిటీ.

జనసముద్రం న్యూస్. పాచిపెంట మండలం. తేదీ: 23 జులై 2024.పార్వతీపురం మన్యం జిల్లాలో దళితులు, గిరిజనులు,బి.సి కులల్లో ఉన్నటువంటి పేదలు సాగు చేస్తున్నటువంటి భూములకు పట్టాల మంజూరు చేయాలని. పాచిపెంట మండల కేంద్రంలో వాల్పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు జన్ని. రామయ్య మాట్లాడుతూ శివ్వాము దళితులు సాగు చేస్తున్న భూములకు హక్కులు కల్పించకుండా పెత్తందారులు దాడులకు దిగడం సరైనది కాదని, అలాగే కుడుమూరు సర్వేనెంబర్ 48 లో సాగు చేస్తున్న గిరిజన భూములకు పట్టాలు ఇవ్వాలని, పద్మాపురం ఇనాం భూములు సమస్యలు పరిష్కారం చేసి సాగు హక్కులు ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా అన్సర్వేడు భూములను సర్వేలు చేసి వెంటనే సాగు హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు డిమాండ్ చేశారు. పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాళ్ళు సాగు చేస్తున్న భూములకు హక్కుల కోసం ఏళ్ల తరబడి పోరాటం చేసిన పట్టించుకోని జిల్లా, మండల ప్రభుత్వ అధికారులకు నిరసనగా ఈనెల 29న కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా పేదల మారక పోవడానికి కారణం పాలకులు,అధికారులు నిర్లక్ష్యం కారణంగా సాగుహక్కులు ఇవ్వని కారణంగా ప్రభుత్వం ఇచ్చినటువంటి బ్యాంకు లోన్స్,రాయితీలు, వ్యవసాయ పనిముట్లు కోల్పోవడంతో పేదల అభివృద్ధి చెందటం లేదని ఇప్పటికైనా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయకుండ సాగు చేస్తున్నటువంటి నిజమైన దళితులకు, గిరిజన పేద రైతులందరికి ఆదుకునే విధంగా చట్టాలను సక్రమంగా



అమలు చేయాలని, దీని కారణంగా పేదలు భూములను కోల్పోతున్నారని అందువలన పేదలంతా ఐక్యంగా పోరాడాలని, హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 29వ తేదీన జరిగిన కలెక్టరేట్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మానస, పనస వినోద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కురిడి శ్రీనివాసరావు నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పాచిపెంట మండల కార్యదర్శి బోను గౌరు నాయుడు, సి.ఐ.టి.యు నాయకులు కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

## దొనకొండ విమానాశ్రయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియ

జన సముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి) స్థానిక దొనకొండ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటంలో భాగంగా దొనకొండ విమానాశ్రయమును కలెక్టర్ సందర్శించారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జాన్ ఇర్విన్ మరియు దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి దొనకొండ తాసిల్దార్ కె. సుజాత. మండల అభివృద్ధి అధికారి వసంతారావు నాయక్. అధికారుల సమక్షంలో విమానాశ్రయాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ దొనకొండలో ముందుగా నాయకులు కలిసి పూల మాలలతో చాలు వాళ్ళతో స్వాగతం పలికారు జిల్లా కలెక్టర్ మరియు మండల అధికారుల సమక్షంలో దొనకొండ విమానాశ్రయాన్ని కలెక్టర్ సందర్శించడం జరిగింది ఇందులో భాగంగా అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అర్జీ రూపంలో కలెక్టర్ కి వినతి పత్రాలు పలు సమస్యలపై ఇవ్వడం జరిగింది కలెక్టర్ వెంటనే అధికారులను పిలిచి సమస్యలను పరిష్కరించేందుకు దోహదపడాలని వారికి తెలియజేశారు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయాన్ని సందర్శించడమైందని ఇందులో భాగంగా అక్కడ ఉన్న భూమి విస్తీర్ణం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అభివృద్ధి చేసేందుకు అనుగుణంగా ఉంటుందా అనే అంశంపై విసిటింగ్ లో భాగంగా దొనకొండకు రావడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు అయితే అధికారుల సమక్షంలో వివరాలు అడిగి



తెలుసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్ మండల తహసిల్దార్ కె. సుజాత. మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్ ఆయా శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## కేంద్ర ప్రభుత్వం నుండి.. 15వేల కోట్లు అమరావతికి కేటాయించడం శుభపరిణామం

### ఇది ఒక రాజు నీతిజ్ఞ చతురుతా పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు

### కృష్ణ అర్జున కలయికతో చేసిన యుద్ధం అంటున్న కూటమి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 23 జనసముద్రం న్యూస్ అమరావతి న్యూస్:-ఇది ఒక శుభదినం ఇది ఒక శుభ పరిణామం ఇది ఒక రాజనీతిజ్ఞని చతురత పవన్ చంద్రబాబు కృష్ణార్జున కలయిక లాగా చేసిన యుద్ధ ఫలితం ఇది పది సంవత్సరాలుగా ఎదురుచూసిన కలలు నేడు నిజమయ్యాయి రాష్ట్ర విభజనతో చిగురుటాకులా వణికి పోతున్న... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2014- 19 లో చంద్రబాబు నాయుడు గారు కొంత ఊపిరి ఊదారు కానీ గజన్ రూపంలో... శని దాపరించింది 2014-19 లో కూడా అప్పటి కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి... ఏ1%డ%ఎ2 లు నిధులు రాకుండా రాష్ట్రాన్ని ముంచారు ఇక 19- 24 గురించి మాట్లాడుకునే అవసరం లేదు .... డిసాస్టర్ షో రాష్ట్ర విభజన జరిగి గిర్రున 10 సంవత్సరాలు తిరిగాయి కష్టపడ్డాడు ఫలితం దక్కింది ఇప్పుడు వచ్చింది అవకాశం భగవంతుడు మెచ్చాడు అన్ని రకాలుగా కాలం కలిసి వచ్చింది ఇక ఒక దార్శనికుడి చేతిలో పెట్టుబడి ఉంటే ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో మనం కొత్తగా చెప్పుకునే అవసరం లేదు ఈరోజు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 15000 కోట్ల రూపాయల అమరావతి కేటాయించడం నిజంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చేసుకున్న పుణ్యం ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు వలన ఇది సాధ్యమైంది భూములు త్యాగం చేసిన రైతులకు ఇది నిజంగా నేడు అద్భుతమైన గొప్ప పండుగ ఇంకా వెనుకబడిన జిల్లాలకు రాయలసీమ నాలుగు ప్రకాశం ఉత్తరాంధ్ర మూడు జిల్లా కలిపి 8 జిల్లాలో ప్రత్యేక ప్యాకేజీ కూడా ఇవ్వబోతున్నారు అని కేంద్ర ఆర్థిక మంత్రి పార్లమెంట్ సాక్షిగా కొద్దిసేపటి క్రితం ప్రకటించారు ...ఇది వరం తెలుగు రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరం కూడా నిధులు మంజూరు చేసి త్వరగా పూర్తి చేయడానికి సహకరిస్తామని చెప్పటం కూటమి ప్రభుత్వం సాధించిన ఘన విజయం హైదరాబాద్ -బెంగళూరు విశాఖపట్నం - చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ కూడా రూపు దాల్చే అవకాశాలకు తలుపులు తట్టారు నాకు కేంద్రంలో మంత్రి పదవులు కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని నమ్మిన చాణుక్యుడు చంద్రబాబు నాయుడు గారు చూపిన తెగువ త్యాగం నేడు స్పష్టంగా కనపడింది బడ్జెట్లో రాష్ట్ర ప్రజలు ఇంత గొప్ప నాయకత్వాన్ని




ఎన్నుకుని తమ రాష్ట్రాన్ని తామే మరల పునర్ నిర్మించుకునే గొప్ప

## కేంద్ర బడ్జెట్ లో అంధ్రప్రదేశ్ కు భారీ కేటాయింపులు కూటమి ప్రభుత్వ విజయం - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



జనసముద్రం న్యూస్ జూలై 23,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో భారీ కేటాయింపుల పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేసారు. ఈరోజు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి 15 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయం, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, హైద్రాబాద్ - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, పూర్వోదయ పథకం ద్వారా ఏపీకి ప్రత్యేక ప్రాజెక్టులు, రాజధాని అమరావతి అభివృద్ధి కి, పోలవరం నిర్మాణానికి హామీ, విశాఖ-చెన్నై కారిడార్ లో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యేక సాయం, పారిశ్రామిక కేంద్రాలు గా కొప్పర్తి, ఓర్వకల్లు ల అభివృద్ధి, నీరు, రైల్వే, విద్యుత్, రోడ్లు ప్రాజెక్టులకు దశలవారీగా నిధుల కేటాయింపులు సాధిస్తున్నామంటే ఇది కూటమి ప్రభుత్వం వలనే సాధ్యమయిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల కంటే ముందు పుట్టా మహేష్ కుమార్ వివిధ శాఖల మంత్రులను అలాగే సహచర ఎంపీలతో కలసి పోలవరం ప్రాజెక్టు నిధులకోసం ప్రయత్నించిన విషయం తెలిసిందే.



## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జులై 23, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.

మాచర్ల పట్టణం లో మంగళవారం మధ్యాహ్నం వంకాయలపాటి రాజీవ్ కుమార్ కుమార్తె పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో ఏపీ రాజధాని అమరావతి కి 15వేల కోట్లు : నక్షత్రపు ప్రసాదరావు



జనసముద్రంన్యూస్, జులై 23, పల్నాడు జిల్లా, మాచర్ల. మంగళవారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అమరావతి రాజధాని కి 15 వేల కోట్ల రూపాయలు కేటాయించారు. అలాగే పోలవరం నిర్మాణానికి మరియు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, విశాఖపట్నం చెన్నై రహదారి అభివృద్ధికి మరియు ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులను భారీగా ప్రకటించింది. పవన్ కళ్యాణ్ గారు ఏ స్వార్థం చూసుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం గత పది సంవత్సరాలుగా ఎంతో శ్రమించారు. దాని ఫలితమే ఈరోజు ఎన్డీఏ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం వారి సహాయ సహకారాలు అందించడం జరిగింది. అలాంటి నాయకుడు సారధ్యంలో పనిచేయటం జనసైనికులుగా మాకు ఒక గొప్ప వరము గా భావిస్తున్నాం. జనసేన పవన్ కళ్యాణ్ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేశారు .అలాంటి త్యాగాలను గుర్తించి తెలుగుదేశం వారు జనసైనికుల్ని జనసేన నాయకుల్ని కలుపుకొని పోవాల్సిందిగా జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణాపై టాస్క్ ఫోర్స్ దాడులు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై23 కుక్కునూరు మండలం




పేదలకు ఉచితంగా ఇసుక ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యం. కలెక్టర్ వెట్రిసెల్వికి ఇసుక అక్రమ తరలింపుపై ఫిర్యాదు రావడంతో విచారణ చేయమని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ కు ఆదేశం.డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ ఆధ్వర్యంలో పోలవరం డియస్పి, డిడి మైన్స్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిమితికి మించి ఉన్న లారీలను లంకాలపల్లి నుంచి అశ్వారావుపేట కాటాకు తరలించడం జరిగింది. ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడిస్తే ఊరుకునే ప్రసక్తి లేదు. డీపీఓ మరియు జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు శ్రీనివాస విశ్వనాధ్ కుక్కునూరు మండలం, ఇబ్రహీంపేట ఇసుక డిపో నుంచి పరిమితికి మించి ఇసుకను తీసుకెళు _న్న మూడు తెలంగాణ లారీలను పట్టుకున్న అధికారులు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 24,జూలై,2024

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థి ఫీజులు బహిరంగపరచాలి డివైఎఫ్ఐ


♦ చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యార్థి సంస్థలపై చర్యలు తీసుకోవడం
♦ విద్యాసంస్థలు నిబంధనలు సమాచారం ఇవ్వండి ఎంఈఓ బి రాముడికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి సూర్య కిరణ్ వినతి పత్రం




జనసముద్రం న్యూస్ ,ఏలూరుప్రతినిధి జులై 23
జంగారెడ్డిగూడెం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల నిబంధనలు సమాచారం కోరుతూ ఎంఈఓ బి రాముడికి వినతిపత్రం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లా సూర్య కిరణ్ సమర్పించారు అనంతరం సూర్యకిరణ్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం టౌన్ లో గల ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విద్యాసంస్థల్లో కనీసం భోజన వసతులు డైనింగ్ హాల్స్ లేని విద్య సంస్థలు ఉన్నాయని భోజనం సమయంలో విద్యార్థులు బహిరంగ ప్రదేశంలోభోజనాలు చేస్తున్నారని అలాగే విద్యాసంస్థల్లో ఫీజుల రియంబర్స్మెంట్ బహిరంగపరచక పోవడంలో అదనంగాడబ్బులుచెల్లిస్తున్నామనివిద్యార్థులతల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చట్ట ప్రకారం విద్యార్థులు ఫీజులు బహిరంగపరచవలసిందిగా ఉన్నప్పటికీ పాటించకపోవడం చట్ట విరుద్ధమని అలాగే విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత విద్య హక్కు పై అధికారులు ప్రత్యేక దృష్టి సాగించాలని చైతన్య తదితర విద్యాసంస్థల్లో ఫీజు మినహా అధిక ధరలకు పుస్తకాలు యూనిఫామ్స్ దుస్తువులు అమ్మకాలకు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని తక్షణమే విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్విద్యసంస్థలపర్మిషన్ నిబంధనలు పరిశీలించాలని సమాచార హక్కు చట్టం 2005 చట్ట ప్రకారం పూర్తి వివరాలు ధృవీకరించి ఇవ్వాలని చట్ట విరుద్ధంగా విద్యాబోధన జరుగుతున్నటువంటి విద్య సంస్థలపై సంబంధిత అధికారులు ఎంక్వయిరీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు దేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ కార్యచరణ ప్రణాళికను ఎజెండాగా తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం వెంకట్రాజు ఎన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వరద ప్రభావిత బాధిత ఇళ్లకు వెళ్లి ప్రజలను వరద పునరావాస కేంద్రాలకు రావలసిందిగా విజ్ఞప్తి చేసిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ ,శివ ,కిషోర్ లు స్పందించిన ప్రజలు.. పునరావాసాలకు తరలింపు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి
ఏలూరు/వేలేరుపాడు, జులై 22 :
గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వరద ముంపు గ్రామాలలో పర్యటించి వరద తీవ్రత దృష్ట్యా సురక్షిత ప్రాంతాలకు తరలి రావలసిందిగా వరద ముంపు గ్రామాల ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి విజ్ఞప్తి చేశారు. కుక్కునూరు మండలంలోని కౌడిన్యముక్తి, వేలేరుపాడు మండలంలోని చాకరపల్లి గ్రామాలలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వరద సహాయక కేంద్రాలకు రావలసిందిగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. గోదావరి వరద మరింత పెరిగితే ప్రమాదమని, గోదావరి వరద ఉధృతి తగ్గేంతవరకు వరద పునరావాస కేంద్రాలలో ఉండాలని ప్రజలను కోరారు. వరదల కారణంగా మీకు ఎటువంటి నష్టం కలగకుండా రాష్ట్ర



ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించి పునరావాస కేంద్రాలకు తరలి రావాలన్నారు. కలెక్టర్ విజ్ఞప్తి మేరకు అంగీకరించిన కుక్కునూరు మండలంలోని కౌడిన్యముక్తి గ్రామ ప్రజలను అధికారులు మాధవరం గ్రామపంచాయతీలోని మద్రిపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ కి తరలించారు. వేలేరుపాడు మండలం చాకరపల్లి గ్రామాన్ని సందర్శించి కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి ప్రజలు స్పందించారు. చాకరపల్లి గ్రామంలోని ప్రజలను అధికారులు దాచారం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ కి తరలించారు. అనంతరం వేలేరుపాడు మండలం కన్నయ్యగుట్ట అంగన్వాడీ కేంద్రంలో నిత్యావసర వస్తువుల స్టాక్ పాయింట్ ను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. వరద కారణంగా రహదారి సౌకర్యం లేని గ్రామాలకు 3 రోజులకు సరిపడా 5 కిలోల బియ్యం, అరకేజీ కందిపప్పు, అరకేజీ వంటనూనె, టమాటా, ఉల్లిపాయలు, మిర్చి, బంగాళాదుంపలు, తదితర కూరగాయలు కేజీ చొప్పున నిత్యావసర సరుకులను, ప్రతీ ఇంటికి వాటర్ పాకెట్స్ ఒక బస్తా చొప్పున ఇంటింటికి సిబ్బంది అందించారన్నారు.
జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, డీఎస్ ఓ ఆర్.సత్యనారాయణ రాజు, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి ఎం మంజుభార్గవి, తహసీల్దార్ చిన్నారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విచారణ కమిటీ కి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి – మన్యం గిరిజన సేవా సంఘం. అధ్యక్షుడు మంచాల.



జనసముద్రం న్యూస్,పాచిపెంట మండలం. తేదీ 23 జులై 2024.
పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో గల సాలూరు, పాచిపెంట మండలాల్లో గిరిజనేతరలో గిరిజనులగా చలామణి అవుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సంపాదించి గిరిజన అభ్యర్థులకు అన్యాయం చేస్తున్నారని మన్యం గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మంచాల ఈశ్వరరావు ఆరోపించారు. అందులో భాగంగా సాలూరు మండలానికి చెందిన పి.బి.ఎస్ బలరాం రాజు. జి.సి.సి. డి.ఎం కార్యాలయంలోని ఎం.ఎఫ్.సి.గోడౌన్లో చేస్తున్నారు ఇతనిపై నకిలీ గిరిజనుడని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయగా సాలూరు మండలం తాసిల్దార్ మరియు రెవెన్యూ పరిశీలకులుగా విచారణ జరపగా ఇతను ఓ.సి. క్షత్రియ కులమునకు చెందిన వారిని జిల్లా కలెక్టర్ కి తమ నివేదికను సమర్పించారనీ తెలిపారు.
అలాగే పాచిపెంట మండలంలోని ఎ.స్జీ.టీ లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులైన పి.బి.ఎస్ నూకమహేశ్వరరావు సన్నాఫ్ అప్పారావు మరియు జలుమూరు హరికృష్ణ సన్నాఫ్ సూర్యనారాయణ రాజు వీరు కూడా పాచిపెంట తాసిల్దార్ మరియు రెవెన్యూ పరిశీలకులు వీళ్ళిద్దరిపై విచారణ జరిపి ఓ.సి క్షత్రియ కులమునకు చెందినవారు అప్పటి ఉమ్మడి విజయనగరం జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పించడం జరిగిందని మరియు ఐ.టీ.డీ.ఏ జిల్లా స్థాయి విచారణ కమిటీ కూడా సమర్పించడం జరిగిందని తెలిపారు దీనిపై సత్వర జిల్లా స్థాయి విచారణ కమిటీ ఐటిడిఏ చర్యలు తీసుకుని నిజమైన గిరిజనులకు,గిరిజన అభ్యర్థులకు న్యాయం చేయాలని మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు మంచాల ఈశ్వరరావు కోరారు.

# కంది వరి విత్తనాలు సబ్సిడీ మీద ఇస్తున్నట్లు దొనకొండ వ్యవసాయ అధికారి ఎన్. లక్ష్మీనారాయణ తెలియజేశారు

జనసముద్రం న్యూస్–దొనకొండ ప్రతినిధి
దొనకొండ మండలానికి ఖరీఫ్ 2024 పంట కాలానికి మొదట విడతగా 130 క్వింటాలు విత్తనాలు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు ఇందులో కందులు 50 కింటాలు వడ్లు బిపిటి 52 04 రకం 80 క్వింటాలు ఉన్నాయని లక్ష్మీనారాయణ తెలియజేశారు చందవరం రైతు సేవ కేంద్రంలో సిసిఆర్సి కార్డులపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం 30% సబ్సిడీ మీద కంది విత్తనాలను కేజీ వరి విత్తనాలను కి రూ.5/–చొప్పున సబ్సిడీపై సరఫరా చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు ఒక్కో రైతుకి 5 ఎకరాల వరకు ఇస్తారని. కంది విత్తనాలు నాలుగు కేజీల ప్యాకెట్ పూర్తి ధర 560/–కాగా సబ్సిడీ 168 రూపాయలు ఫోను రైతు వాటాగా 392



చెల్లించాలని లక్ష్మీనారాయణ తెలిపారు అలాగే ఒరి విత్తనాల ప్యాకెట్ 25 కేజీలు ఒక ప్యాకెట్ ధర 10 45 కాగా 125 రూపాయలు సబ్సిడీ పోను 920 చెల్లించాలని తెలిపారు ముందుగా రైతులు పొలం పాసుపుస్తకం ఆధార్ కార్డు నకల్లో ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు



చేయించుకొని రైతు వాటా చెల్లించాలని కోరారు వీటిని రైతులు కొనుగోలు చేస్తే రైతులు అవసరం మేరకు ఇంకా ఇప్పిస్తామని మండల రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు

# రైల్వే కోడూర్... పంచాయతీ రాజ్ లో... అవినీతి జలగ...

♦ సాయంత్రం 6. 30ని.,కి ఆఫీస్ తలుపులు తెరుచి ఎం బుక్కులు కోసం వెతుకులాడడం
♦ అడిగితే... ఓబులవారు పల్లి "వైసిపి నాయకుడు" తీసుకురమ్మన్నాడు, అని చెప్పడం...
♦ టిడిపి గవర్నమెంట్ లో...! వైసీపీ పెత్తనం ఏంటయ్యా..?? అంటూ ప్రజల ఆశ్చర్యపోవడం..

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ రిపోర్టర్
జూలై 23 జన సముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణము, పంచాయతీ రాజ్ ఆఫీసు నందు.. సాయంత్రం 6. 30ని.,తరువాత ఆఫీస్ తాళాలు తీసి వర్క్ ఇన్స్పెక్టర్ మస్తాన్... బెదురు బెదురుగా లోపలికి బయటికి తిరుగుతూ ఉండడం... అటు వెళుతూ ఉన్న విలేకరులము అది గమనించి ఏం చేస్తున్నాడు.. అని లోపలికి వెళ్లి చూడగా.. ఎం బుక్కులు కోసం వెతికిలాడుతున్నారు. ఈ సమయంలో మీరు ఇక్కడ ఏం చేస్తున్నారు సార్ అని అడిగితే ఎం బుక్కుల కోసం వెతుకులాడుతున్నాను అని చెప్పడం జరిగినది.ఈ వర్క్ ఇన్స్పెక్టర్.. కానీ అతను బీరవాలో అతని ఎం బుక్కులు ఉంటాయి తప్ప



అన్ని రూముల్లో వెతుకులాడుతూ ఉండటం ఏంటి అని ప్రశ్నించగా నేను ఎక్కడ పెట్టానో నాకు గుర్తులేదు, అని పొంతనలేని సమాధానం చెప్పడం జరిగినది..
ఆఫీస్ తాళాలు వాచ్మెన్ దగ్గరగాని లేదా డీఈవో దగ్గర గాని ఉంటాయి అంతేకానీ మరి ఎవరు వద్ద ఉండవు అని వాచ్మెన్ కూడా చెప్పడం జరిగినది.
ఈ వర్క్ ఇన్స్పెక్టర్ మస్తాన్ దగ్గర ఏ విధంగా వచ్చాయో ఇంతకీ ఆ టైంలో ఎందుకు అవసరం వచ్చిందో లేఖ అతను చేసిన చెప్పలేని అవకతోక పనుల ఫైల్స్ తారుమారు చేయాలనుకున్నాడో ఏమిటో తెలియని స్థితిలో విలేకరులు ఉండిపోవాల్సి వచ్చింది... అంతేకాక అక్కడ ఉన్న కొంతమందికి తెలిసి ఈ టైంలో ఇతనికి ఏం పని రికార్డులు తారుమారు చేయడానికి ఇక్కడికి వచ్చాడేమో అంటూ అక్కడ ఉన్నటువంటి టీ బంకుల్లో కూల్ డ్రింక్ షాప్ వద్ద రోడ్డుమీద ఉన్నటువంటి కొంతమంది ప్రజలు చెప్పుకొచ్చారు ముందున్న ప్రభుత్వంలో ఏమేమి తప్పులు చేశారో అవన్నీ మబ్బి పెట్టుకోవడానికి మదనపల్లిలో జరిగిన ఘటన ఆఫీసులను తగలబెడుతున్నారు.. కనుక ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారు ఆఫీసుల వద్ద పోలీసు వారిని నిఘా ఉంచాలని కోరుతూ.
ఇటువంటి వారిని, పై ఆఫీసురకు రిపోర్ట్ చేసి ఆ టైంలో నీకేం పని ఉన్నది నిలదీసి అతని తప్పు చేసి ఉంటే కలెక్టర్ వారు చొరవ తీసుకుని సస్పెండ్ చెయ్యాలి.. ఆఫీస్ టైం అయిపోయిన తర్వాత ఆఫీస్ తలుపులు తీసి ఇటువంటి పొరపాటు తనాలకు పాటుపడుతున్నారు అంటూ విశ్లేషకులు ప్రజలు రాజకీయ నాయకులు చెప్పుకొచ్చారు..
ఇటువంటి వర్క్ ఇన్స్పెక్టర్ మస్తాన్ పై ఎంక్వయిరీ వేసి చేసిన తప్పులు ఏమన్నా ఉంటే బయట పెట్టాలని కలెక్టర్ వారిని రైల్వే కోడూర్ ప్రజలు విశ్లేషకులు కోరుతున్నారు...

# తమ్మిలేరు రిజర్వాయర్ ను సందర్శించిన డి.ఎస్.పి. యు రవిచంద్ర

జనసముద్రం న్యూస్,జులై23
ఏలూరు జిల్లా ప్రతినిధి
చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం వద్ద గల తమ్మిలేరు రిజర్వాయర్ ను జంగారెడ్డిగూడెం, డి.ఎస్.పి,యు,రవిచంద్ర,మంగళవారం సందర్శించారు, ఈ కార్యక్రమంలో, డి.ఎస్.పి మాట్లాడుతూ. తమ్మిలేరు రిజర్వాయర్. ఫుల్ స్టోరేజ్ అయ్యి ఉన్నందు వలన ఈ సమయంలో.తమ్మిలేరుచూడటానికివచ్చే పర్యాటకుల పట్లజాగ్రత్తవహించాలని.తమ్మిలేరురీడింగ్ విషయంలో .సిబ్బందిఅప్రమత్తంగాఉండాలనితమ్మిలేరు రిజర్వాయర్ సిబ్బందికి సూచించారు.
తదనంతరంతమ్మిలేరురిజర్వాయర్ఎ,ఇ.ఇ,పరమానంద న్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ్మిలేరులోనికి మంగళవారం మధ్యాహ్నం సమాచారం ప్రకారం కాచ్ మెంట్ ఏరియా లో వర్షం, ఎగువ నుండి వస్తున్న వరద 1481,క్యూసెక్కులు గా వున్నట్లు ఎ. ఇ. ఇ. పరమానందం తెలిపారు. రిజర్వాయర్ పూర్తి నీటి మట్టం 355 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం తమ్మిలేరు బేసిన్ 347.39 అడుగులు గాను గొనెల




వాగు బేసిన్ 347.13 అడుగులు గాను వుంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 3 టి.ఎం. సి. లు కాగా ప్రస్తుత నీటి నిల్వ 1.720 టి.ఎం.సి. లుగా వుందని పరమానందం తెలిపారు.
ఈ కార్యక్రమంలో. చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్, చింతలపూడి సబ్ ఇన్స్పెక్టర్, కుటుంబరావు. జంగారెడ్డిగూడెం ఏఎస్ఐ సోంబాబు. చక్రి. తమ్మిలేరు రిజర్వాయర్ సూపర్వైజర్, రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.


# ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్




జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 23,
ఈరోజు మధిర పట్టణంలో లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ, కోటా డేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు, కోన నరసింహారావు, దూదేకుల జానీ మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఆర్టీసీ విలీన ప్రక్రియకు బ్రేక్





♦ కార్మికులు, ఉద్యోగుల్లో పలు సందేహాలు.
♦ బకాయిలతో యాజమాన్యం ఉక్కిరిబిక్కిరి.

జనసముద్రం జమ్మికుంట
(టౌన్) న్యూస్ ప్రతినిధి: 23 జూలై
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ఎక్కడికక్కడే నిలిచిపోయిందని కార్మికులు, ఉద్యోగులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.
గత ప్రభుత్వంలో ప్రారంభించిన ప్రక్రియ ఎన్నికల కారణంగా ఆగిపోగా.. నూతన ప్రభుత్వంలోనూ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. నెలలు గడుస్తున్నా ఆర్టీసీ విలీనంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోవడం సంబంధిత చర్యలేవి ముందుకు సాగక పోవడంతో కార్మికులలో, ఉద్యోగ వర్గాలలో రకరకాల సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.
వాస్తవానికి ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల ప్రచారంలో ఆర్టీసీకి సంబంధించి కాంగ్రెస్ పార్టీ రెండు హామీలు ఇచ్చింది. అందులో ఒకటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం (మహాలక్ష్మి పథకం) కాగా అధికారంలోకి వచ్చిన వెంటనే అమల్లోకి తీసుకువచ్చింది.
ఇక..రెండోది ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కాగా ఇది ఏ మాత్రం ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ ఆర్టీసీ కార్మికులకు అనేక వరాలు ప్రకటించగా ఏ ఒక్కటి అమలు కాలేదు.
నిధులు కేటాయించకపోవడంతో ఆర్టీసీ తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది.
నిర్వహణ లోపాలతో ఆర్టీసీ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోందని కార్మికులు, ఉద్యోగులు నిరాశ. నిస్పృహలకు లోనవుతున్నారు.

# భువనగిరిలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.23,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రంన్యూస్భువనగిరి:–బుధవారం రోజున (24.07.2024) మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు 33/11కేవీ అనంతరం సబ్స్టేషన్ లో మరమత్తులు జరుగుతాయి.కావున అనంతరం,తాజ్పూర్,పగిడిపల్లి మరియు హన్మాపూర్ లకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని భువనగిరి టౌన్ విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు.



# డోర్నకల్ నియోజకవర్గంలో ఆకస్మిక పర్యటన చేసిన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 23

మంగళవారం డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాల, అంగన్వాడి సెంటర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వర్షాకాలం సీజన్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పిహెచ్ సి పరిధిలోని (13) సబ్ సెంటర్స్ ద్వారా ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారు లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి విష జ్వరాలు ప్రబలకుండా, సానిటేషన్, వైద్య సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు,
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు ఏమైనా విష జ్వరాలు వచ్చాయా అనే విషయమై సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు,
ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, గ్రామాల వారి గా వైద్య సేవలు



అందించే నివేదికను ప్రతిరోజు సమర్పించాలన్నారు, కస్తూరిబా పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని పాఠశాలలో ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీరు, విద్యుత్తును ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిని గమనిస్తూ తన ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు,
రాజు తండాలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు,
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ను సందర్శించారు, దరఖాస్తులను వెంటనే నమోదు చేయాలన్నారు,
అనంతరం స్థానిక తహసిల్దార్ , ఎంపీడీవో, వైద్యాధికారు, పంచాయతీరాజ్, సంబంధిత అధికారులతో వర్షాకాలం (యాక్షన్ ప్లాన్) అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, గ్రామాలలో సానిటేషన్ పక్కగా నిర్వహించాలని, అవసరం ఉన్నచోట వైద్య సిబ్బంది ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రణాళిక ప్రకారం సంబంధిత శాఖల సిబ్బందిక్షేత్రస్థాయిలో పనిచేయాలని, ఆదేశించారు,
అనంతరం చింతల్ తండాను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ సానిటేషన్, వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు,
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారినీ డాక్టర్ సాధ్విజ, ఎంపీఓ మీర్జా, సిహెచ్ఓ వీరబాబు, తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

జనసముద్రం ,జూలై23 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పెద్దపల్లి జిల్లా మహిళా కేంద్రం సాధికారత ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల సంకల్ప్ కార్యక్రమంలో బాగంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా జెండర్ స్పెషలిస్ట్ స్వప్నా, పైనాన్స్ లిట్రాసి స్పెషలిస్ట్ సంధ్యరాణి, మాట్లాడుతు.... ఆడపిల్లల పట్ల లైంగిక వేదింపులు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయని అడపిల్లలకు భద్రత కరువు అవుతుందని, ఇలాంటి ధారుణాలు చేసే వారు ఎక్కువగా మన చుట్టే ఉంటారాని ఎవరిని నమ్మవద్దని జాగ్రతగా ఉండలని గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు ఆడ పిల్లల సంఖ్య రోజు రోజుకి తగ్గిపోతుందని,ఆడపిల్లల రేటును పెంచడానికి కేంద్ర ప్రభుత్వం, బేటీ బచావో బేటీ పడవో పతకం ఏర్పాటు చేసారని చెప్పు, అత్యవసర సమయలలో హెల్ప్ లైన్ నంబర్లు 181,100,112,1098,104 వినియోగించు కోవలని చెప్పారు అలగే సినీయర్ సిటిజన్



లకుప్రభుత్వం అండగ ఉంటుందని వారికి కేటాయించిన హెల్ప్ లైన్ నంబర్ అందరికీ తెలిసి ఉండలని పోషకా ఆహారం తీసుకొని అందరు ఆరోగ్యంగా ఉండలని, మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పతకాలు అందరు వినియోగించు కోవాలని, ప్రభుత్వ పతకాల పట్ల అందరికీ ఆవగాహన ఉండాలని, వివరించారు.
ఈ కార్యకారమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వేల్పుల .రమేశ్, సభ్యులు మీసాల.సత్యనారాయన,కే. మహేందర్ ,శిరీష ,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కవ్వాల్ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన మహిళా కమిషన్ సభ్యురాలు



జన్నారం మండలం విలేఖరి
జనసముద్రం న్యూస్ జులై 23
మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను మహిళా కమిషనర్ సభ్యురాలు ఈశ్వరి భాయ్ తనిఖీ చేశారు.
మంగళవారం మధ్యాహ్నం ఆమె ఆ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగాపాఠశాలల్లోని9 10 వ తరగతి విద్యార్థినులతో ఆమె మాట్లాడారు. శ్రద్ధగా చదువుకుంటే భవిష్యత్తుn బాగుంటుందని లక్ష్యాన్ని చేరుకునేందుకు బాగా చదువుచదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ధర్నా



యాదాద్రి భువనగిరి జిల్లా జులై.23, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ధర్నా చేశారు.
ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శివ మాట్లాడుతూ స్కాలర్షిప్ లు విడుదలచేయకపోవడంతోవిద్యార్థులుఅనేకఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ కార్యదర్శి రాజు,శివాజీ,భవ్య తదితరులు పాల్గొన్నారు

# వరి పత్తి పంటల సాగులో రైతులు యజమాన్య పద్ధతిలో దృష్టి పెట్టాలి



జన్నారం మండల విలేకరి
జనసముద్రం న్యూస్ జులై 23
మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలోని రైతులు వరి పత్తి పంటల సాగులో రైతులు యజమాన్య పద్ధతులపై దృష్టి పెట్టాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు సూచించారు.వరి పత్తి పంటల సాగుపై మంగళవారం మధ్యాహ్నం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ జన్నారం మండల వ్యవసాయ అధికారులు పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటలు ఎదుగుదలకు కావలసిన ఎరువులు యూరియా మందులు వాడాలని సూచించారు.

# కవ్వాల్ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి.



జన్నారం మండల విలేకరి జనసముద్రం న్యూస్ జులై 23
మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలం లోని కవ్వాల్ లో గల బాలికల ఆశ్రమ గిరిజన పాఠశాలను లితెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని 9 మరియు పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న వసతి సౌకర్యాలు, విద్య బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గది, వంట సరుకులను పరిశీలించారు. విద్యార్థులకునాణ్యమైనభోజనంఅందించాలని,అంటువ్యాధులు వ్యాపించకుండ జాగ్రత్తలుతీసుకోవాలనిఅన్నారు.కాగ పాఠశాలలో నెలకొన్న కొన్ని సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి దృష్టికి తీసుకెళ్లగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం హాస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రేపు జరుగు ఖమ్మం జిల్లా యం ఆర్ పి ఎస్ యం యస్ పి అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి :సునీల్ మాదిగ



జనసముద్రం న్యూస్ప్రతినిధి
మధిరజూలై 23,
మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు. బోనకల్ మండల కేంద్రంగా జరిగిన సమావేశం మండల అధ్యక్షుడు తోటపల్లి చిన్న సైదులు మాదిగ అధ్యక్షతనజరిగినసమావేశంలో ముఖ్యఅతిథి గా యం ఆర్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు 24 న ఖమ్మం జిల్లా కేంద్రంగా అంబేద్కర్ భవన్ నందు ఉదయం 11 గంటలకు జరుగు యం ఆర్ పి ఎస్ యం యస్ పి అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని సుప్రీంకోర్టు తీర్పు వెలువడే లోపే ప్రతి గ్రామంలో జండావిష్కరణ కార్యక్రమం జరగాలని పూర్తిస్థాయి నిర్మాణం జరగాలని కనుక పూర్తి గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గస్థాయి నాయకత్వం సమావేశం హాజరు కావాలని మాదిగల ఆకాంక్షన SC వర్గీకరణ ఆకాంక్ష నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో..యం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ,యం ఆర్ పి ఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి బలవంతపు నరసింహారావు మాదిగ (భీమ్) ఇరుగు జ్ఞానేష్ మాదిగ,గద్దల రవి మాదిగ ఆదూరి ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీఐ మధు





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 23,
లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ మరియు రైట్ పాత్ హ్యూమానిటీ టీ వీ ట్రస్ట్ చైర్మన్ షేక్ గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందే గర్భిణీ స్త్రీలకు మరియు మేజర్ ఆపరేషన్ చేయించుకునే రక్తహీనత కలిగి బాధపడే వారికిరక్తంఅందాలనేసదుద్దేశంతో
ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన సీఐ మధుగారు పాల్గొని రక్తదానశిబిరాన్నిప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకుల్ని అభినందించినారు.
మధిర సివిల్ హాస్పిటల్ డాక్టర్ అనిల్ గారు పాల్గొని ప్రతి 90 రోజులకి ఒకసారి ఆరోగ్యవంతులు అందరూ విరివిగా రక్తదానం చేయచ్చని తెలియజేశారు.
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, గారు మరియు పాటిబండ్ల సత్యం బాబు గారి చేతుల మీదుగా రక్తదాతలకి పండ్లు పంపిణీ చేశారు.
డాక్టర్ పృద్వి నాయక్ గారు లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ చైర్మన్ ఫైముస్ గారు చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు ,ఈ కార్యక్రమానికి ఎహెరా రాజు గారు,కే శ్రీను, కోన నరసింహారావు, ఆర్గనైజింగ్ సభ్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు, ప్రభుత్వ రక్త నిధి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, హెచ్ ఈ ఓ గోవింద్ యస్ టీ యస్ సందీప్, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, షేక్ మహబూబ్, ఎహెరా చైర్మన్ రాజు, శ్రీధర్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

# కవి కోకిల. కవి సామ్రాట్. పద్మభూషణ్. క్రీ.శే. గౌ. శ్రీ గుర్రం జాషువా గారి 53వ వర్ధంతి సభకు కడియాలకు ఆహ్వానం..



జనసముద్రం న్యూస్
(దొనకొండ ప్రతినిధి)
ఈనెల 24వ తేదీన దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగునున్న కవి కోకిల. కవి సామ్రాట్. పద్మభూషణ్. క్రీ. శే. గౌ. శ్రీ గుర్రం జాషువా గారి 53వ వర్ధంతి సభకు హాజరుకావాలని దర్శి నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి. టిడిపి నాయకులు కడియాల లలితా సాగర్ లో హాజరుకావాలని దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం నియోజకవర్గంలో దళితుల ఎదుర్కొంటున్న సమస్యల మీద రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులుగర్నెపూడి ప్రేమ్ కుమార్. నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ.లు వారి దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా నియోజకవర్గంలో అంబేద్కర్ సామాజిక భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా అందుకు లలిత్ సాగర్ గారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే స్థల పరిశీలన చేయించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంనిర్మాణం కొరకు మా వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు రాచపూడి మోషే. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు గోళ్ళ పాటి. మార్కు మాదిగ. దళిత నాయకులు రేపూడి .యోహాన్. తాళ్లూరి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు..

# డిగ్రీ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన వెంకటేశ్వర కాలేజ్ విద్యార్థులు









జూలై 23 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
శ్రీవెంకటేశ్వర డిగ్రీ కాలేజీకి చెందిన విద్యార్థులు మంగళవారం రోజున మహాత్మా గాంధీ యూనివర్సిటీ వెలువర్చిన డిగ్రీ ప్రథమ, ద్వితీయ ,తృతీయ సంవత్సర ఫలితాలలో గోడకొండ్ల , మాల్ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గుర్రం .దివ్య ,9.76 బి జెడ్ సి టాపర్గా నిలిచారు నూకల . ప్రేమలత బీకాం కంప్యూటర్ టాపర్ 9.56, దోరపల్లి అఖిల 9.52 .బిఎస్సి ఎంపీసీఎస్. టాపర్, బొడ పుష్పలత 9.28 బి ఏ. టాపర్ గా నిలిచారు.
ఈ సందర్భంగా కాలేజీ యజమాన్యం ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్అంబటి.జయపాల్ రెడ్డి ,కళాశాల సిబ్బంది నరసింహ,మహేష్విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న మహబూబాబాద్ పోలీసులు

## పోలీసులు ఓచ్చే.బియ్యం ఓచ్చే..ఇంటికి కరెంటు ఓచ్చే.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 23
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లచర్ల గ్రామం లో నివాసం ఉంటున్న సూరబోయిన రాములమ్మ ఆమె వయసు 80 ఎవరు పట్టించుకోని పరిస్థితి లో ఉందని తెలుసుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు డోర్నకల్ సీఐ ఉపేందర్, ఎస్.ఐ సంతోష్ తనకు ఒక నెలకు సరిపోయే విధంగా బియ్యం,రేషన్ అందించడం జరిగింది.
అదే విధంగా కరెంటు లేక చీకటిలో ఇబ్బంది పడకుండా కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి కరెంటు వచ్చేలా చర్యలు తీసుకున్నారు.రెండు రోజుల్లో పూర్తి కరెంటు కనెక్షన్ ఇప్పిస్తామన్నారు. ప్రతీ నెల కావలసిన రేషన్ అందిస్తాం అని సీఐ ఉపేందర్ హామీ ఇచ్చారు. ప్రజలపై చూపిస్తున్న ప్రేమభిమానాలా పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు.

# తెలంగాణ నుండి ఎనిమిది మంది ఎంపీలను గిఫ్ట్ ఇస్తే బడ్జెట్లో మొండి చేయి చూపిన కేంద్ర బిజెపి ప్రభుత్వం..... సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 23
కేంద్ర ప్రభుత్వం నేడు పార్లమెంట్ టు లో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి ఆందోళన వ్యక్తం చేశారు.. తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో 8 మంది బిజెపి పార్లమెంటు సభ్యులుగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.. కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి బండి సంజయ్ ఉండి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు.. విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ గిరిజన యూనివర్సిటీకి నిధులు ఏవి అని ప్రశ్నించారు.. ఎన్నికల ముందు ప్రధానమంత్రి పలు ఎన్నికల సభల్లో బిజెపి మళ్లీ దేశంలో అధికారంలోకి వస్తే తెలంగాణను అన్ని విధాలుగా బడ్జెట్ లో ఆదుకుంటామని గొప్పలు చెప్పి ఓట్లు దండుకొని నేడు అధికారంలోకి వచ్చి తెలంగాణకు మొండి చేయి చూపెట్టడం బాధాకరమని అన్నారు.. అన్ని రంగాల్లో బడ్జెట్ లో తెలంగాణకు బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు మొత్తంగా 8 మంది ఎంపీలు ఉండి ఇక్కడికి వచ్చి మాటలు చెప్పడం తప్పే ఢిల్లీలో మోడీ ముందు మాట్లాడలేకపోతున్నారని దుయ్యబట్టారు తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే మాట్లాడని బిజెపి తెలంగాణ ఎంపీలు తెలంగాణ నుండి కేంద్ర మంత్రులు గా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజయ్లు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. వీరికి పదవులు ఎందుకు తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే రాజీనామా చేసి ఢిల్లీలో కొట్లాడాలని అన్నారు బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తెలంగాణకు నిరాశపరిచిందని అన్నారు

# విలీనగ్రామాలకు ఎక్కువ నిధులివ్వండి.

## ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేసిన విలీన గ్రామాల నాయకులు.



మహబూబాబాద్. జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 23
మహబూబాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని ఆయా గ్రామాల నాయకులు శంతన్ రామరాజు, కౌన్సిలర్ భూక్య రవికుమార్, అడ్వొకేట్ షేక్ పాషా, తదితరులు ఎమ్మెల్యే డా. బీ. మురళీ నాయక్ కు విజ్ఞప్తి చేశారు. 2018లో మున్సిపాలిటీలో విలీనమైన శనిగపురం, బేతోల్, ఈదుల పూసపల్లి, గాంధీ పురం, ఆనంతారం, జమాండ్లపల్లి గ్రామాలను అభివృద్ధి చెయ్యడంలో గత బీఆరెస్ పాలకులు, ప్రస్తుత మున్సిపాలిటీ బీఆరెస్ పాలకమండలి పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యేకు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, కరంటు, అందరికీ మంచినీరు లాంటి మౌలికవసతుల కల్పనలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాల్లోని తండాలు, కాలనీల్లో ఎన్నో సమస్యలు తిష్ట వేశాయన్నారు. పేరుకు మున్సిపాలిటీ అయినా గత ఐదేండ్లలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరిన్ని నిధులు కేటాయించి ఆయా గ్రామాలను అభివృద్ధి పరిచే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే డా. బీ.మురళీ నాయక్ అసెంబ్లీ సమావేశాల అనంతరం విలీన గ్రామాల్లో ఉన్న సమస్యలపై దృష్టిపెట్టి ఓ ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు.
ఇంకా ఈకార్యక్రమంలో గుగులోత్ నేతాజీ, గుగులోత్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram